నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 29°
కనిష్ఠం 17°

నాగర్‌కర్నూల్

సోమవారం 1, జనవరి 2018 | ntnews.com | ntngkl.com | పేజీలు : 16



జిల్లా కేంద్రంలో బేకరి వద్ద కిక్కిరిసిన కొనుగోలుదారులు



సెంటర్ స్ప్రెడ్ లో..

కోటి ఆశలతో..

కొత్త సంవత్సరంలోకి..



"ఎన్నో ఆశలు.. ఎన్నో కోరికలు..మరెన్నో ఆలోచనలతో ప్రణాళికలు తయారు చేసుకొని నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టాం. మన కలలను నిజం చేసేందుకు.. అన్ని అవసరాలను తీర్చేందుకు.. మనకు అవకాశాలు కల్పించేందుకు.. కొత్త సంవత్సరం సిద్ధమైంది. అయితే మన బలం, బలహీనతలను అంచనా వేసుకొని, మన బలాన్ని పోగేసుకుంటూ.. బలహీనతలు అధిగమించేందుకు నిరంతరం శ్రమిస్తేనే విజయశిఖరాలు చేరుకోగలం.. అనుకున్నది సాధించగలం."

కాలగమనంలో మరో ఏడాది గడిచింది. ఆదివారం అర్ధరాత్రి 00:00 సమయానికి కొత్త సంవత్సరానికి అంకురార్పణ జరిగింది. నూతన సంవత్సరానికి జిల్లా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. వీధివీధిలో కేక్ కటింగ్, పటాకులు పేల్చి సంబురాలు నిర్వహించారు. బేకరీలు, కేక్ దుకాణాలు కిక్కిరిసిపోయాయి.

- నాగర్‌కర్నూల్ టౌన్

- జిల్లా అంతటా న్యూ ఇయర్ సంబురం
- 2018 కొత్త సంవత్సరానికి స్వాగతం..
- శుభాకాంక్షలు, నినాదాలతో హోరెత్తిన వీధులు
- మద్యపానంపై పోలీసుల నియంత్రణ
- పాత జ్ఞాపకాలు పదిలం
- కొత్త ఆశలకు స్వాగతం
- కిక్కిరిసిన చికెన్‌షాప్ సెంటర్లు
- కిటకిటలాడిన బేకరీలు
- జిల్లా ప్రజలకు ప్రముఖుల శుభాకాంక్షలు

ప్రాజెక్టులపై ప్రతినెలా సమీక్ష

- జల విజయ యాత్రను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు
- మర్రి జనార్దన్‌రెడ్డి
- మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్యే మర్రి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు

16

సెంటర్ స్ప్రెడ్ లో..



చరిత్రాత్మకం

నిరంతరం.. వెలుగులు

- వ్యవసాయానికి 24 గంటలు కరెంట్
- డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి సరఫరా
- జిల్లాలో 7,6401 విద్యుత్ కనెక్షన్లు
- లబ్ధిపొందనున్న 2.64లక్షల మంది రైతులు



సీడీపీవో గ్రాండ్ మోడల్ పేపర్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

మెయిన్ నిపుణ తరువాయి

101. స్వధార్ గృహాల్లో వృద్ధ మహిళలు గరిష్టంగా ఎన్నేండ్ల వరకు ఉండొచ్చు?
1) ఐదేండ్లు 2) నాలుగేండ్లు
3) మూడేండ్లు 4) రెండేండ్లు

102. ఉజ్వల పథకం అమలు కోసం రాష్ర్టాలు ఎంత శాతం నిధులు భరించాల్సి ఉంటుంది?
1) 10 శాతం 2) 30 శాతం
3) 50 శాతం 4) 25 శాతం

103. POCSO చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2012, నవంబర్ 14 2) 2012, అక్టోబర్ 14
3) 2012, నవంబర్ 24 4) 2012, అక్టోబర్ 24

104. పూర్ణశక్తి కేంద్రాలను ఏ పథకం కింద ఏర్పాటు చేశారు?
1) సబల 2) ఉజ్వల
3) NMEW 4) POCSO ACT

105. NRHM ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2005, ఏప్రిల్ 12 2) 2005, ఏప్రిల్ 21
3) 2005, ఏప్రిల్ 24 4) 2005, ఏప్రిల్ 26

106. మొబైల్ వ్యాక్సిన్ సేవలు ప్రారంభించిన తొలి రాష్ట్రం?
1) తెలంగాణ 2) గోవా
3) హర్యానా 4) కర్ణాటక

107. కింది వాటిలో దేన్ని 'ఇంటర్నేషనల్ బిల్ ఆఫ్ రైట్స్ ఫర్ ఉమెన్'గా పిలుస్తారు?
1) CRC 2) CEDAW
3) UNDHR 4) RGSEAB

108. బాలబంధు పథకాన్ని ఎవరు అమలు చేస్తున్నారు?
1) మానవవనరుల అభివృద్ధి శాఖ
2) కుటుంబ, శిశు సంక్షేమ శాఖ
3) NCPCR 4) NCW

109. 'తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్' అనే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2014, నవంబర్ 24 2) 2015, నవంబర్ 24
3) 2014, నవంబర్ 25 4) 2015, నవంబర్ 25

110. SJGSY పథకంలో ఎన్ని గ్రామీణాభివృద్ధి పథకాలను విలీనం చేశారు?
1) 5 2) 4 3) 6 4) 7

111. ఏ కమిటీ సూచనల మేరకు NRLM ను రూపొందించారు?
1) హషీమ్ కమిటీ 2) రామ్‌ధన్ కమిటీ
3) రాధాకృష్ణ కమిటీ 4) రంగరాజన్ కమిటీ

112. 'ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన' పథకం కింద శాశ్వత వైకల్యం కలిగినప్పుడు ఎంత మొత్తం చెల్లిస్తారు?
1) లక్ష 2) లక్షా యాభై వేలు
3) మూడు లక్షలు 4) 2 లక్షలు

113. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. గ్రామజ్యోతి 1. గంగదేవిపల్లి
బి. హరితహారం 2. చిలుకూరు
సి. మిషన్ కాకతీయ 3. సదాశివపేట
డి. పల్లె ప్రగతి 4. కొడిపల్లి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-1, సి-4, డి-3

114. కింది వాటిలో దేన్ని స్టెప్ మైగ్రేషన్ అంటారు?
1) తాత్కాలిక వలసలు 2) సుదీర్ఘ వలసలు
3) గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు
4) పట్టణాల నుంచి గ్రామాలకు వలసలు

115. అంతర్జాతీయ వలస విషయంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న దేశం?
1) చైనా 2) ఇండియా
3) ఆస్ట్రేలియా 4) బ్రెజిల్

116. దేశంలో అత్యధికంగా కనిపించే వలస రూపం ఏది?
1) రూరల్ టు అర్బన్ మైగ్రేషన్
2) అర్బన్ టు రూరల్ మైగ్రేషన్
3) ఇంటర్నేషనల్ మైగ్రేషన్
4) ఇంట్రా నేషనల్ మైగ్రేషన్

117. ఆల్కహాలిజం అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) అబ్రహం మాస్లో
3) స్పెన్సర్ 4) కొలిన్స్

118. మద్యపానం సేవించేవారిని 5 రకాలుగా వర్గీకరించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) డాన్ కాహలన్
3) మార్షల్ 4) క్లీఫర్డ్ బీర్స్

119. కింది వాటిలో తీవ్రమైన ఆల్కహాల్ సేవనాన్ని గుర్తించండి?
1) α ఆల్కహాలిజం 2) β ఆల్కహాలిజం
3) ε ఆల్కహాలిజం 4) γ ఆల్కహాలిజం

120. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సారా వ్యతిరేక ఉద్యమం ఏ గ్రామంలో ప్రారంభమైంది?
1) కొడిపల్లి 2) గంగదేవిపల్లి
3) దూబగుంట 4) చౌటుప్పల్

121. స్కిల్ ఇండియా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2015, నవంబర్ 2) 2014, నవంబర్
3) 2015, అక్టోబర్ 4) 2014, అక్టోబర్

122. 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' నినాదం?
1) బెటర్ ఇండియా, బ్రైట్ ఇండియా
2) లెట్ అజ్ మేక్ ఇండియా, ద స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్
3) యువ భారత్, నైపుణ్య భారత్
4) యువశక్తి, భారత శక్తి

123. అరిస్టాటిల్ మోడల్ ఆఫ్ కమ్యూనికేషన్‌లో లేని అంశం ఏది?
1) స్పీకర్ 2) స్పీచ్ 3) ఆడియన్స్ 4) సిగ్నల్

124. గ్రేప్‌వైన్ కమ్యూనికేషన్ అంటే ఏమిటి?
1) ఫార్మల్ కమ్యూనికేషన్
2) ఇన్‌ఫార్మల్ కమ్యూనికేషన్
3) వెర్బల్ కమ్యూనికేషన్
4) నాన్‌వెర్బల్ కమ్యూనికేషన్

125. కింది వాటిలో 3D ఉపకరణాన్ని గుర్తించండి?
1) ఏనుగు బొమ్మ 2) ఏనుగు పటం
3) ఏనుగు వీడియో 4) 1, 3

126. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. ఆత్మహత్య ఆలోచనలు 1. Social Group work
బి. మంచినీటి సమస్య 2. Social Action
సి. భూ నిర్వాసితులు 3. Community Organisation
డి. సూక్ష్మ పరపతి 4. Social Case Work
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-2
4) ఎ-2, బి-4, సి-1, డి-3

127. కింది వాటిలో వ్యక్తి సేవాపద్ధతి సూత్రం కానిది ఏది?
1) Rapport 2) Venalation
3) Communication 4) Acceptance

128. సంఘ సంక్షేమ కృషి లేదా శాస్త్రం అనేది?
1) ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం
2) సమస్యలకు పరిష్కారం చూపడం
3) సమస్యలకు శాస్త్రీయ పరిష్కారం చూపడం
4) పైవన్నీ

129. వ్యక్తిసేవా పద్ధతికి సంబంధించి 4 'P'లను తెలిపినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

130. సోషల్ డయాగ్నసిస్ అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

131. కింది వాటిలో సోషల్ కేస్‌వర్క్ టూల్స్‌ను గుర్తించండి?
ఎ. రెఫరల్ సేవలు బి. మంత్రణం సేవలు
సి. ప్రదర్శనలు డి. సమూహ చర్చలు
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

132. సంఘ సంక్షేమశాస్త్రం ఎందుకు వృత్తిగా పరిగణించబడుతున్నది?
ఎ. కోడ్ ఆఫ్ ఎథిక్స్ ఉంది కాబట్టి
బి. శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆధారపడి ఉంది కాబట్టి
సి. సమాజంలో దీని సేవలు అవసరం కాబట్టి
డి. వృత్తిపరమైన విలువలు పాటిస్తుంది కాబట్టి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) బి, సి 4) ఎ, సి, డి

133. సోషల్ కేస్‌వర్క్ ప్రాసెస్‌ను గుర్తించండి?
1) ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - స్టడీ - ఎవాల్యేయేషన్ - ఇంటర్వెన్షన్
2) ఇన్‌టేక్ - ఇంటర్వెన్షన్ - స్టడీ - డయాగ్నసిస్ - ఎవాల్యుయేషన్
3) ఇన్‌టేక్ - స్టడీ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్
4) స్టడీ - ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్

134. క్లైంట్ అంటే?
1) సమస్యల్లో ఉన్నవాడు
2) సమస్యల్లో ఉండి సోషల్‌వర్కర్‌ను సహాయం కోరినవాడు
3) వినియోగదారుడు 4) పైవన్నీ

135. సమూహ సేవ ప్రధానతత్వాన్ని గుర్తించండి?
1) సమూహ అనుభవాల ద్వారా సమస్యలు తీర్చడం
2) చర్చల ద్వారా సమస్య పరిష్కారం
3) పోలీకల ద్వారా సమస్య పరిష్కారం
4) పైవన్నీ

136. ఇన్‌వాలెంటరీ గ్రూప్, వాలెంటరీ గ్రూప్ అనే భావనను తెలిపినది ఎవరు?
1) ఫెర్డినాండ్ టోనీస్ 2) సోర్కిన్
3) సాండర్సన్ 4) కూలే

137. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్‌వర్క్ అనేది ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1944 2) 1936 3) 1924 4) 1928

138. క్షేత్ర సిద్ధాంతాన్ని తెలిపినది ఎవరు?
1) హామిల్టన్ 2) జేమ్స్
3) కర్ట్‌లెవిన్ 4) మెకైవర్

139. కింది వాటిలో కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ఎలిమెంట్ కానిది?
1) కమ్యూనిటీ ఆర్గనైజర్ 2) ఏజెన్సీ
3) క్లైంట్ 4) ఇండివిజువల్స్ ఇన్ గ్రూప్

140. 'వర్కింగ్ విత్ కమ్యూనిటీస్' అనే గ్రంథాన్ని రాసినది ఎవరు?
1) రాస్ 2) గాంగ్రేడ్
3) సురేష్ 4) సిద్ధిఖీ

141. అల్మా-అటా డిక్లరేషన్ దేనికి సంబంధించినది?
1) ప్రాథమిక ఆరోగ్యం 2) ప్రాథమిక సంరక్షణ
3) టీకాలు 4) పైవన్నీ

142. నల్లగొండ టెక్నిక్ దేనికి సంబంధించినది?
1) నీటిశుద్ధి పద్ధతి 2) కంపోస్ట్ తయారీ పద్ధతి
3) ఘన పదార్థాల నిర్వహణ పద్ధతి
4) ఇమ్యునైజేషన్ పద్ధతి

143. WHO ప్రకారం ఆరోగ్యం అనే నిర్వచనంలో భాగం కాని అంశం ఏది?
1) ఉద్వేగపరమైన అంశం
2) మానసికపరమైన అంశం
3) శారీరకపరమైన అంశం
4) సాంఘికపరమైన అంశం

144. పోలియో మెల్లిటస్‌కు కారణమయ్యే వైరస్ ఏది?
1) ఆర్బో వైరస్ 2) ఎంటిరో వైరస్
3) లెంటి వైరస్ 4) కరోనా వైరస్

145. 'ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2017 2) 2016 3) 2015 4) 2014

146. 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 1995 2) 1985 3) 2001 4) 2013

147. పెంటావాలెంట్ టీకాలో ఎన్ని సంక్రమణ వ్యాధులకు సంబంధించిన టీకాలు ఉంటాయి?
1) ఆరు 2) నాలుగు 3) మూడు 4) ఐదు

148. కిందివాటిలో విటమిన్ C దేనిలో అధికంగా లభిస్తుంది?
1) ఉసిరి 2) నిమ్మ 3) చింతపండు 4) బత్తాయి

149. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంతమంది జనాభాకు ఆరోగ్య సేవలు అందిస్తుంది?
1) 20,000-30,000 2) 10,000-20,000
3) 5,000-10,000 4) 15,000-25,000

150. USHA అనే క్యాడర్ ఏ పథకంలో భాగంగా ఉన్నది?
1) NRHM 2) NUHM
3) IGNUY 4) NHM

సమాధానాలు

101-1	102-2	103-1	104-3	105-1	106-1
107-2	108-3	109-1	110-3	111-3	112-4
113-1	114-4	115-2	116-1	117-1	118-2
119-3	120-3	121-2	122-2	123-4	124-2
125-1	126-2	127-2	128-3	129-1	130-2
131-1	132-1	133-3	134-2	135-1	136-3
137-2	138-3	139-3	140-4	141-1	142-1
143-1	144-2	145-1	146-2	147-4	148-1
149-1	150-2.				

---

1. చంద్రయాన్-1 ప్రయోగాన్ని ఎప్పుడు నిర్వహించారు?
1) 2007 2) 2008 3) 2009 4) 2010

2. 4500- 5000 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం ప్రయోగించగలిగే భారత అంతరిక్ష నౌక?
1) పీఎస్ఎల్వీ-XL 2) జీఎస్ఎల్వీ- మార్క్ I
3) జీఎస్ఎల్వీ- మార్క్ II 4) జీఎస్ఎల్వీ- మార్క్ III

3. సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో పూర్తిస్థాయిలో ఎన్ని రాకెట్ లాంచింగ్ పాడ్‌లు ఉన్నాయి?
1) 1 2)2 3) 3 4) 4

4. ఇప్పటి వరకు ఎన్ని జీఎస్ఎల్వీ ప్రయోగాలు నిర్వహించారు?
1)7 2)8 3)9 4)10

5. చుట్టూ స్ట్రాప్ -ఆన్ మోటార్లు లేని పీఎస్ఎల్వీ కోర్ అలోన్ రూపం లిఫ్ట్ - ఆఫ్ సమయంలో బరువు ఎంత?
1) 294 టన్నులు 2) 320 టన్నులు
3) 230 టన్నులు 4) 630 టన్నులు

6. ఇస్రో ప్రయోగించిన జపాన్ ఉపగ్రహం?
1) టెక్సర్ 2) అజైల్
3) యూనిబ్రైట్ 4) ప్రొయిటరస్

7. కింది వాటిలో ఇస్రో ఇప్పటి వరకు ఏ దేశ ఉపగ్రహాలను ప్రయోగించలేదు?
1) అల్జీరియా 2) లక్సెంబర్గ్
3) అర్జెంటీనా 4) నైజీరియా

8. ఇస్రో ఇనర్షియల్ సిస్టం యూనిట్ ఎక్కడ ఉన్నది?
1) బెంగళూరు 2) అహ్మదాబాద్
3) తిరువనంతపురం 4) ముంబై

9. అంగారక కక్ష్యలోకి విజయవంతంగా మంగళ్‌యాన్ చేరినట్లు మొదట గుర్తించినది?
1) ఇండియన్ డీప్ నెట్‌వర్క్
2) కాన్‌బెర్రా డీప్ స్పేస్ నెట్‌వర్క్
3) నాసా డీప్ స్పేస్ నెట్‌వర్క్
4) యురోపియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్

10. అంగారకుడిపై ప్రధానంగా ఏ వాయువును గుర్తిస్తే జీవ సంకేతాలకు సమాచారం లభించే అవకాశం ఉంటుంది?
1) అమ్మోనియా 2) మిథేన్
3) హైడ్రోజన్ 4) ఆక్సిజన్

11. చంద్రయాన్-1లో భాగంగా ఏ దేశానికి చెందిన పరికరం చంద్రుడిపై నీటి జాడలను గుర్తించింది?
1) భారత్ 2) అమెరికా
3) బెల్జియం 4) జర్మనీ

12. జీఎస్ఎల్వీ- మార్క్3 నౌక బరువు?
1) 294 టన్నులు 2) 409 టన్నులు
3) 630 టన్నులు 4) 750 టన్నులు

13. ఈశాన్య రాష్ర్టాల్లో అంతరిక్ష సేవలను విస్తరించే లక్ష్యంతో ఏర్పాటైన నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఎక్కడ ఉన్నది?
1) యుమియం, మేఘాలయ 2) పాకియాంగ్, సిక్కిం
3) దిస్‌పూర్, అసోం 4) అగర్తల, త్రిపుర

14. క్రయోజెనిక్ ఇంజిన్‌లో వినియోగించే ప్రొపెల్లెంట్?
1) ద్రవ ఆక్సిజన్ 2) డైమిథైల్ హైడ్రోజన్
3) ద్రవ హైడ్రోజన్ 4) పాలిబ్యూటాడైఈన్

జవాబులు: 1-2, 2-1, 3-4, 4-2, 5-3, 6-3, 7-4, 8-3, 9-3, 10-2, 11-2, 12-2, 13-3, 14-1


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

సమాజ సేవలో ప్రతి ఒక్కరూ.. భాగస్వాములవ్వాలి

■ ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : సమాజ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కల్వకుర్తి ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో టీఎస్ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. పేద విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఇతోధికంగా నిధులు కేటాయిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ బాధ్యతలో మమేకం కావాలని ఎమ్మెల్సీ కశిరెడ్డి సూచించారు. అనంతరం ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు, అయ్యప్ప పడిపూజలు ఎమ్మెల్సీ కశిరెడ్డి, మాజీ ఎంపీ జగన్నాథం, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ విజితారెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవోలు బాసునాయక్, శంకర్ నాయక్, పీఆర్‌టీయూ రాష్ట్ర బాధ్యులు తుమ్మల సురేందర్‌రెడ్డి, శ్రావణ్, జంగయ్య, జిల్లా నాయకులు మల్లేశ్, వెంకట్‌రెడ్డి, మల్లయ్య, జోసఫ్, కమలాకర్‌రావు, కల్వకుర్తి, వెల్దండ, ఊర్కొండ, చారకొండ, వంగూర్ మండలాల అధ్యక్ష కార్యదర్శులు ఉదయ భాస్కర్, కృష్ణారావు, విద్యాసాగర్, చంద్రశేఖర్, కాటమయ్య, సుభాన్, విష్ణువర్ధన్, అంతయ్యగౌడ్, సాయిబాబా, రామకృష్ణ, విశ్రాంత ఉపాధ్యాయులు విజేందర్ పాల్గొన్నారు.



తెగ తాగేశారు..!

■ ఉమ్మడి జిల్లాలో మద్యం అమ్మకాలు రూ.1275 కోట్లు
■ మూడు రోజుల్లో రూ. 17 కోట్ల అమ్మకాలు


స్టాక్ పాయింట్‌లో మద్యం కొనుగోలు చేస్తున్న దృశ్యం

తిమ్మాజిపేట : ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఈ ఏడాది మద్యం ఏరులై పారింది. అమ్మకాలు భారీగా పెరిగి వరుసగా రెండో ఏడు వెయ్యి కోట్ల మార్కుకు తాకింది. ఉమ్మడి జిల్లాలో 2017 సంవత్సరంలో 1275.57 కోట్ల మద్యం అమ్ముడుపోయింది. ఆదివారం చివరి రోజు వరకు ఈ స్థాయి అమ్మకాలు జరిగాయి. జిల్లాలోని 223 మద్యం దుకాణాలు, బార్లు, ఒక క్లబ్‌లో ఈ అమ్మకాలు నమోదయ్యాయి. ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌తో ప్రారంభమైనా, క్యాలెండర్ సంవత్సరంగా ఈ అమ్మకాలు జరిగాయి. ఉమ్మడి జిల్లాలో ఏడాది కాలంగా 23.58 లక్షల కాటన్ల లిక్కరు, 36.36 లక్షల కాటన్ల బీర్లు అమ్ముడు పోయాయి. గత సంవత్సరం అమ్మకాలు 1052 కోట్లు కాగా, ఈ సారి రూ.223 కోట్లు పెరగడం గమనార్హం. నెల చివరి రోజులు కావడంతో శుక్ర, శనివారాల్లో, ఆదివారాల్లో దాదాపు 17.10 కోట్ల అమ్మకాల జరగగా, డిసెంబర్ నెలలో 121.58 కోట్ల అమ్మకాలు జరగడం గమనార్హం. గత రెండు, మూడు రోజులుగా నాలుగు జిల్లాలకు చెందిన దుకాణాలు పెద్ద ఎత్తున మద్యం కొనుగోలు చేయడానికి తిమ్మాజిపేటలోని స్టాక్ పాయింట్‌కు తరలివచ్చారు. చివరి ఆదివారం సెలవు అయినప్పటికీ స్టాక్ పాయింట్ తెరవడంతో మద్యం దుకాణాల దారులతో కిక్కిరిసిపోయింది.







విద్యావలంటీర్లు రిపోర్ట్ అందజేయాలి

నాగర్‌కర్నూల్ టౌన్ : జిల్లాలోని ఆయా పాఠశాలల్లో పనిచేసేందుకు విద్యావలంటీర్లుగా ఎంపికైన వారు జనవరి 2వ తేదీ నుంచి ఆయా మండల విద్యాశాఖ కార్యాలయాలలో రిపోర్టు చేయాలని డీఈవో జనార్దన్‌రావు ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరం 631 విద్యా వలంటీర్లను నియమించడం జరిగిందన్నారు. కాగా ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఉపాధ్యాయ నియామక పరీక్ష నోటిఫికేషన్ వెలువడడంతో 327 మంది విద్యావలంటీర్లు విధుల నుంచి తొలగిపోవడం జరిగిందన్నారు. దీంతో ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని, ఆయా పాఠశాలల్లో బోధనాభ్యాసన ప్రక్రియలకు ఆటంకం కలుగకుండా నాల్గవ విడతలో ముందుగానే అంగీకారం తెలిపిన దరఖాస్తుదారుల నుంచి 276 మంద విద్యావలంటీర్ల జాబితాను ఆయా మండలాల విద్యాశాఖాధికారులకు విడుదల చేయడం జరిగిందన్నారు. వీరంతా 2వ తేదీన మండల విద్యాశాఖ కార్యాలయాల్లో రిపోర్టు చేయాలన్నారు.





ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. కళాశాల సమన్వయ కర్త కె.మంజుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థినులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ పూర్వ విద్యార్థినిలు సమావేశం కావడం అభినందనీయమన్నారు. విద్యార్థినిలందరూ ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల కార్యక్రమానికి హాజరు కావడం వల్ల ఆనందాలను పంచుకోవడంతోపాటు కళాశాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడానికి అవకాశాలు ఏర్పడుతాయన్నారు. కార్యక్రమంలో టి.రాజేశ్వరి, ఉర్మిళ, పుష్పలత, వాసంతి, అంజమ్మ, విజయ, నర్మద, వాణి,నూరయ జబిన్ ప్రశాంతి, స్రవంతి, శ్రీలత, శ్రీలక్ష్మి, చైతన్య, హిమబిందు పాల్గొన్నారు.



అచ్చంపేట

ntnews.com ntngkl.com

పీఆర్టీయూ క్యాలెండర్‌ను..

ఆవిష్కరించిన ఎమ్మెల్యే



పీఆర్టీయూ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అచ్చంపేట టౌన్ : పీఆర్టీయూ టీఎస్ ఉపాధ్యాయ సం ఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మె ల్యే గువ్వల బాలరాజు ఆవిష్కరించారు. పట్ట ణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో నిర్వ హించిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతన సంవత్స రంలో ప్రజలు సుఖ సంతోషాలతో వెలు గొందాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బీచ్యానాయక్, శ్రీ నువాస్‌గౌడ్, నేతలు మల్లిఖార్జున్, గణేష్, పురుశోత్తం, అజ్మ తుల్లా, మోతీలాల్, శ్రీనువాసులు, రాజశే ఖర్‌రావు, విజయ్‌కుమార్, నర్సింహ్మారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవకు కృషి చేయాలి

విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవకు కృషి చేయాలని ఎమ్మెల్యే గువ్వల బాల రాజు పిలుపునిచ్చారు. ఆదివారం అచ్చం పేట పట్టణంలోని రెడ్డి భవన్‌లో నిర్వహిం చిన పశుసంవర్ధక శాఖ ఉద్యోగి రాములు పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గువ్వల పాల్గొని ప్రసం గించారు. ఎన్నో ఏళ్ల పాటు ఉద్యోగంలో అంకిత భావంతో పనిచేసిన రాములును ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో నేతలు రమేశ్‌రావు, లింగం పాల్గొన్నారు.



రాములును సన్మానిస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ

బల్మూరు : మండంలోని కొండనాగుల గ్రామంలోని ప్రధానకుడాలిలో ఆదివారం అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి యువకు లతో కలిసి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విగ్రహ ఏర్పా టకు తనవంతుగా ఆర్థిక సహాయం అంది స్తానన్నారు. అనంతరం అచ్చంపేట నియోజకవర్గ, మండల ప్రజలు, అధికా రులందరికీ 2018 శుభాకాంక్షలు తెలి పారు. 2018లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే విధంగా ప్రయత్నం చేస్తానన్నారు. అనంతరం టీఆర్ఎస్ కార్య కర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కరుణాకర్‌రావు, ధర్మానా యక్, వెంకట్‌రెడ్డి, చంద్రమోహన్, గోపా ల్‌నాయక్, అచ్చంపేట కౌన్సిలర్ విష్ణు మూర్తి, శివ, రాంబాబునాయక్, సర్పంచు సల్లెమ్మ, శ్రీశైలంగౌడ్, శంకర్‌గౌడ్, లింగం, తిరుపతయ్య, అంజినాయక్, చంద్రు, శ్రీను, శివ, సుభాష్, సాయి, ఉన్నారు.



కేక్‌లు కొనుగోలు చేస్తున్న యువకులు



ముగ్గులు వేసుకునేందుకు విక్రయానికి ఉంచిన రంగులు

2017కు వీడ్కోలు..

2018కు ఘన స్వాగతం

అచ్చంపేట టౌన్ : 2017 సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికేందు రకు ప్రజలు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకు న్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు కేకులు కొనుగోలు చేయడంతో పాటు, జనవరి 1న ఇంటి ముందు రంగురంగుల ముగ్గులతో అలరించేందుకు మహి ళలు రంగులను కొనుగోలు చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దనే లక్ష్యంతో ఆదివారం రాత్రి 11గంటల నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు ప్రత్యేక బృందాలచే డ్రంక్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు అచ్చంపేట ఎస్ఐ రమేష్ తెలిపారు. యువకులు మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు.

అమ్రాబాద్‌లో..

2017 సంవత్సరానికి యువకులు వీడ్కోలు పలు కుతూ.. కేరింతలు కొడుతూ 2018 వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు యువత సిద్ధమైంది. ఈ సందర్భంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు కేక్‌లు కొను గోలు చేయడంతో పాటు మిఠాయిలు, రంగుల కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా దుకాణాల వద్ద రద్దీ నెలకొంది. అదేవిధంగా మద్యం ప్రియులు ముందస్తుగానే మద్యాన్ని కొనుగోలు చేశారు.

నేడు ముగ్గుల పోటీలు

లింగాల : మండలంలోని అంబట్‌పల్లిలో నూతన సంవత్సరాన్ని పురష్కరించుకొని రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు రైతు సమన్వయ సమితి గ్రామాధ్యక్షుడు నారాయణగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల యువతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో గెలు పొందిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజే యడం జరుగుతుందన్నారు.

3న క్రీడాకారుల ఎంపిక

లింగాల : తెలంగాణ రాష్ట్ర డానియల్ క్రికెట్ అసోషియేషన్ ఆధ్వ ర్యంలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు ఈనెల 3న క్రీడకారుల ఎంపిక జరుగుతుందని నిర్వహకుడు శ్రీకాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడా మైదా నంలో లీగ్ మ్యాచులు నిర్వహిస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే వారు రెండు ఫొటోలు, ఆధార్ కార్డు జిరాక్స్, కిట్‌బ్యాగు, తెల్లని డ్రస్సు, షూ తెచ్చుకోవాలన్నారు. వివరాలకు 7286967764, 9440712112 సంప్రదించాలన్నారు.

పూలే జయంతి వేడుకలను.. అధికారికంగా నిర్వహించాలి

అచ్చంపేట టౌన్ : తొలి మహిళా ఉపాధ్యాయురాలు సామాజిక విప్లవ కారిణి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎంఎంగౌడ్, నేతలు షేక్ హుస్సేన్, కాశన్నయాదవ్ ప్రభు త్వాన్ని కోరారు. జనవరి 3న ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలన్నారు. ఈనెల 3న అచ్చంపేట పట్టణంలోని టీఎన్‌జీవో భవన్‌లో నిర్వహించే జయంతి ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు.

మానవతా మూర్తి మదర్‌థెరిస్సా



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట టౌన్ : సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మానవతా మూర్తి మదర్ థెరిస్సా అని మాజీ ఎమ్మెల్యే వంశీ కృష్ణ అన్నారు. ఆదివారం అచ్చంపేట మండల పరిదిలోని బోల్గట్ పల్లి గేట్ వద్ద లెనిటీ ఫౌండేషన్ వద్ద ఏర్పాటు చేసిన మదర్ థెరిస్సా విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రతి ఒక్కరూ మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవకు పాటు పడాలన్నారు. కార్యక్రమంలో అమ్రాబాద్ జడ్పీటీసీ అనురాధ, నేతలు రామనాథం, చత్రూనాయక్, శేఖర్, మల్లి ఖార్జున్, సుధాకర్, శోభ, లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారమే.. ఎస్ఎఫ్ఐ ఎజెండా



భగత్‌సింగ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అచ్చంపేట టౌన్ : విద్యారంగ సమస్యల పరిష్కారమే ఎస్ఎఫ్ఐ ఎజెండా అని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు అన్నారు. ఆదివారం అచ్చంటలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. విద్యారంగ సమస్యలపై సమర శీల పోరా టాలు నిర్వహించి ఎన్నో సమస్యల పరిష్కరించిన ఘనత ఎస్ఎఫ్ ఐదే అన్నారు. కార్యక్రమంలో శివ, వంశీ, రియాజ్, సేవ్యానాయక్, సీతారం పాల్గొన్నారు.

కొల్లాపూర్

ntnews.com ntngkl.com

ఘనంగా ధనుర్మాస పూజలు

కొల్లాపూర్‌టౌన్ : పట్టణంలోని శ్రీ రామమందిరం, బండాయిగుట్ట వేంకటేశ్వరస్వామి ఆలయం, వరిదేల మాధవస్వామి ఆలయాల్లో ఆదివారం ధనుర్మాస ఉత్సవాలు కొనసాగాయి. రామమందిరంలో తిరుప్పావాయి సేవ, మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. అంతకుముందు పురోహితుల వేద మంత్రోచ్ఛరణాల మధ్య భక్తులు ధనుర్మాస ప్రత్యేక పూజలను చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటయ్య, గోవింద్‌గౌడ్, రెడ్డిసత్యం, శివగారి రమేష్, దిలీప్, సూరి, రాము, రమేష్‌గౌడ్, వెంకటేష్ యాదవ్, దివాకర్‌సింగ్, చంద్రశేఖరాచారి, శంకర్‌సింగ్, వెంకటేషయాదవ్, వెంకటస్వామిగౌడ్, రామకృష్ణ, బాలపీరు పాల్గొన్నారు.

వాల్మీకులు బీసీలు కాదు ఎస్టీలే

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : వాల్మీకులు మొదటి నుంచి బీసీలు కాదని, కొందరు కుట్ర పూరితంగా వాల్మీకులను విభజించి పాలించారని వాల్మీకి సంఘ కొల్లాపూర్ మండల నాయకుడు ఎంపీటీసీ శంకర్, వాల్మీకి నియోజకవర్గ నాయకుడు కుబేరుడు అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్లూరులో వాల్మీకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని లంబాడ సోదరులు అభ్యంతరం చెబుతున్నారని, కాని వాల్మీకులు పుట్టుకతోనే ఎస్టీలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కొన్నిచోట్ల ఎస్టీ జాబితాలో ఉన్నారని వారు తెలిపారు. అన్నిరంగాల్లో వెనకబడి కుల వృత్తి లేకుండా దుర్భర జీవితం గడుపుతున్న వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. అనంతరం ఎల్లూరు గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా బిచ్చన్న, వెంకటస్వామి, అధ్యక్షుడిగా నిరంజన్, కార్యదర్శిగా రాము, ఉపాధ్యక్షుడిగా ఎల్లస్వామి, శేఖర్, సహాయ కార్యదర్శిగా నర్సింహ, రాముడు, మల్లేష్, మహేష్‌ను ఎన్నుకున్నారు.

చెరువులో పడి మహిళ మృతి



అలివేల మృతదేహం


పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని చెన్నపురావుపల్లి పంగిడి చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం చెన్నపురావుపల్లికి చెందిన అలివేల (48) చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందింది. మృతురాలి భర్త వెంకటస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

మా పంటలకు నీళ్లివ్వండి



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న నాయకులు

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : జొన్నలబొగుడ ఎంజీకేఎల్ఐ రెండో లిఫ్ట్ నుంచి కొల్లాపూర్ మండలం నార్లాపూర్, రాంనాయక్‌తండా, తిర్నాంపల్లి, కుడికిళ్ల గ్రామాల శివారు పొలాలకు గత రెండు వారాలుగా నీళ్లు రాకపోవడంతో రబీలో సాగు చేసిన వేరుశనగ పైరు ఎండుముఖం పట్టాయి. ఎకరాకు రూ.50వేల చొప్పున పెట్టుబడి పెట్టి వేరుశనగ సాగు చేశామని, తీరా గింజ కాయలు పట్టే దశలో సాగునీరు కాలువలకు వదలకపోవడంతో తమ పొలాలు ఎండు ముఖం పట్టాయని ఆయా గ్రామాల రైతులతో కలిసి తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బాలేపీరు దృష్టికి తీసుకవచ్చారు. వారు ఆదివారం ఆయా ప్రాంతాల్లోని వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 500 ఎకరాల్లో వేరుశనగ పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, వెంటనే అధికారులు స్పందించి కాలువలకు నీటిని విడుదల చేయాలని కోరారు.



కోడేరు మండల కేంద్రం వ్యూ



డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రులు జూపల్లి, తుమ్మల నాగేశ్వర్‌రావు(ఫైల్)

నాలుగులైన్ల రోడ్డు నిర్మాణానికి..
రూ.5 కోట్లు మంజూరు

- మారనున్న కోడేరు రూపు రేఖలు
- హర్షం వ్యక్తం చేస్తున్న మండల వాసులు

కోడేరు : మండల కేంద్రమైన కోడేరు ప్రధాన రహదారిని నాలుగులైన్ల రోడ్డు నిర్మాణానికి ఇటీవల ప్రభుత్వం రూ.5కోట్లు మంజూరు చేయటంతో.. త్వరలో కోడేరు రూపురేఖలు మారనున్నాయి. మండల వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు మండల కేంద్రంలో సరైన రోడ్డు సౌకర్యం లేక మండల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. గత సీమాంధ్ర ప్రభుత్వాల హయాంలో కూడా మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయటంలో పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండలంలోని అన్ని ప్రధాన రహదారులను డబుల్‌రోడ్డుగా మార్చటానికి రూ.67 కోట్లు కేటాయించింది. ఇందులో రూ.11కోట్ల వ్యయంతో పెద్దకొత్తపల్లి, నాగులపల్లి గ్రామాల మధ్య డబుల్ రోడ్డు పనులు కొంత మేరకు చేశారు. అలాగే కోడేరు మండలం తీగలపల్లి నుంచి పెద్దకొత్తపల్లి మండలం యాపట్ల వరకు రూ.31 కోట్లు, నర్సాయపల్లి నుంచి వయా కోడేరు మీదుగా నాగర్‌కర్నూల్ రోడ్డుకు రూ.25.65 కోట్లు మంజూరు చేయగా ఇప్పటికే పనులు కొనసాగుతున్నాయి. వీటితో పాటు కోడేరు మండల కేంద్రంలో ఇరుకైన ప్రధాన రహదారిని నాలుగులైన్ల రోడ్డుగా మార్చటానికి ఇటీవలనే ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయించింది. దీంతో కోడేరు మండల కేంద్రం దశదిశ మారనున్నదని పలువురు చర్చించుకుంటున్నారు. నాలుగులైన్ల రోడ్డు నిర్మాణం కోసం నిధులను మంజూరు చేసిన మంత్రులు జూపల్లి కృష్ణారావు, రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వర్‌రావుకు సర్పంచు కవిత కృతజ్ఞతలు తెలిపారు.

చెత్త శుద్ధికై చిత్త శుద్ధితో కదులుదాం

- నగర పంచాయతీ కమిషనర్ రామలింగం పిలుపు

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : స్వచ్ఛ సర్వేక్షన్ 2018 కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్‌ను స్వచ్ఛ కొల్లాపూర్‌గా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ చిత్త శుద్ధితో పని చేద్దామని నగర పంచాయతీ కమిషనర్ రామలింగం పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. స్వచ్ఛ కొల్లాపూర్‌గా తీర్చిదిద్ది జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుటకు పట్టణ వాసులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్రజలను పారిశుధ్యంపై చైతన్య పర్చడం, బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా సాధించడం, చెత్త సేకరణ రవాణా, మొదలగు స్వచ్ఛ సర్వేక్షన్ 2018 లక్ష్యాలను గురించి వివరించారు. పట్టణంలోని ఇళ్లు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, స్కూల్స్, కాలేజీలు, కల్యాణ మండపాల యాజమానులు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్, కాలేజీలు, ఉపాధ్యాయులు విద్యార్థులకు స్వచ్ఛ సర్వేక్షన్ లక్ష్యాల గురించి తెలియజేయాలన్నారు. గూగుల్ ప్లేస్టోర్‌లో కొల్లాపూర్ నగర పంచాయతీ, స్వచ్ఛత అని రెండు యాప్స్ డౌన్‌లోడ్ చేసుకొని కొల్లాపూర్‌లో అపరిశుభ్రంగా ఉన్న ఫొటోలు, ఇతర సమస్యలను ఈ స్వచ్ఛత యాప్‌లో పోస్టు చేస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారు.



మాట్లాడుతున్న రామలింగం

తెలంగాణ ప్రభుత్వ చర్యలు హర్షణీయం

- గౌడ సంఘం జిల్లా సీనియర్ నాయకుడు పలుస రామకృష్ణగౌడ్

కొల్లాపూర్‌టౌన్ : గౌడ కులస్తులు కల్లుగీత కార్మిక సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షణీయమని గౌడ సంఘం జిల్లా నాయకుడు రామకృష్ణగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కల్లుగీత కార్మికులకు సంబంధించిన ఈత చెట్లకు చెందిన పన్నును రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావుగౌడ్ ప్రకటించడం అభినందనీయమన్నారు. ఎక్సైజ్ అధికారులు గౌడ గీత కార్మికుల నుంచి ఎలాంటి పన్ను వసూలు చేయకుండా స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం జరిగిందన్నారు. కల్లుగీత కార్మిక సొసైటీల రెన్యువల్స్‌ను పది సంవత్సరాలకు ఒకమారు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన జీవో జారీ చేయడం పట్ల గీత కార్మికులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. గీత కార్మికులకు గుర్తింపు కార్డు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తంచేశారు. గత రెండు నెలల కిందట గౌడ, గీత కార్మిక సంఘం నాయకులు మంత్రి జూపల్లికి సమస్యలు తెలియజేయగా.. స్పందించిన మంత్రి ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావుగౌడ్‌తో మాట్లాడుతూ గౌడ గీత కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలు, లైసెన్స్‌ల రెన్యువల్స్‌ను పదేళ్లకు ఒకమారు చేసే విధంగా అవసరమైన జీవోను అమలులోకి తీసుకురావాలని కోరినట్లు ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు, మంత్రులు పద్మారావుగౌడ్, జూపల్లికి గౌడ గీత కార్మికుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ యువజన కమిటీ ఎన్నిక

పెద్దకొత్తపల్లి : మండలంలోని నక్కలపల్లిలో ఆదివారం యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాంలాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ యువజన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా మల్లేష్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ఆన్‌లైన్‌లో రైతుల అర్జీల నిక్షిప్తం

కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : పట్టణంలోని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ భవనంలో ఆదివారం కూడా రెవెన్యూ అధికారులు రైతుల అర్జీలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేశారు. ఆదివారం చివరి గడువు కావడంతో గ్రామాల్లో నిర్వహించిన భూ ప్రక్షాళన కార్యక్రమం సందర్భంగా వచ్చిన దరఖాస్తులను రికార్డు పరంగా సర్వే నెంబర్లు, భూమి యాజమాని పేరుతో సహ ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేపట్టారు. ఈ ప్రక్రియ ను తహసీల్దార్ సరస్వతి పర్యవేక్షించారు. కార్యక్రమంలో డీటీ రాంమోహన్, సీనియర్ అసిస్టెంట్ నజీరోద్దీన్, వీఆర్వోలు కుర్మయ్య, శ్రీనివాసులు, చెన్నయ్య, వీఆర్ఏలు స్వామి, వనిత, స్వరూప ఉన్నారు.

ఇంటింటికీ.. మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న సర్పంచు

కోడేరు : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ తెలంగాణలో భాగంగా ప్రతి ఇంటింటికీ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని మైలారం సర్పంచు వేణుగోపాల్‌రావు అన్నారు. మండల పరిధిలోని మైలారంలో ఆదివారం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా తీర్చిదిద్దటానికి ప్రభుత్వం ప్రతి ఇంటికి మరుగుదొడ్డి సౌకర్యం కల్పిస్తుందన్నారు. 50 మంది లబ్ధిదారులకు ఇంటింటికీ తిరిగి ఒక్కొరికీ రూ.6000 చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచు గేమ్యానాయక్, నాయకులు మశయ్య, భాస్కర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఉషేన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

నూతన సంవత్సర శుభాకాంక్షలు

LAND FOR SALE
హైదరాబాద్ నుండి నాగ్‌పూర్ హైవేకు 40 నుండి 60 KMల దూరంలో 5, 10, 15, 20, 25, 60 ఎకరాలు. వ్యవసాయం, ఫామ్‌హౌజ్, ఇండస్ట్రియల్ వెంచర్స్‌కు అనుకూలమైన భూములు అమ్మకమునకు కలవు.
నూతన సంవత్సర శుభాకాంక్షలు
సంప్రదించండి: చెఱుకుపల్లి అశోక్ రెడ్డి
Ph: 9652535757 9618012936

BHASHYAM DEVELOPERS PVT.LTD.
కొల్లూరు Open ప్లాట్స్ & VILLAS
• Ozone County L.P.No.34, HMDA Approved
• 24x7
MMTS
9849588299

WANTED DEVELOPMENT SITES
అపార్ట్‌మెంట్లు, ఇండ్లు కన్‌స్ట్రక్షన్ చేయబడును.
SLN REALTORS AND DEVELOPERS
Proprietor: CHANDU
Ph: 90147 46056, 79816 16367

PLOT FOR SALE
"నేటి పెట్టుబడి రేపటి బంగారు భవిష్యత్తుకి నిధి"
గజం 3000 EMI కలదు
శ్రీశైలం హైవే ఆమనగల్ దగ్గర పెద్దాపూర్‌లో హైవే ఫేసింగ్‌కు అనుకొని DTCP అప్రూవ్డ్ & యాదగిరిగుట్ట పాత లక్ష్మీనరసింహ గుడికి దగ్గరలో లేఅవుట్‌లో ప్లాట్స్ కలవు. ప్లాట్‌తో పాటు మలబార్ మొక్కలు ఉచితంగా ఇవ్వబడును.
Cont: 8885731233 9948033142

HAPPY NEW YEAR 2018
ప్రపంచస్థాయి దివ్యక్షేత్రముగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట మరియు పర్యాటక కేంద్రముగా రూపుదిద్దుకుంటున్న భువనగిరి ఖిల్లా దగ్గర HMDA & DTCP & YTDA Approved ప్లాట్లు BANK LOAN సౌకర్యంతో కలవు.
Subhakara PROPERTIES INDIA PVT. LTD.
MEENESH GOUD డైరెక్టర్
9010708466

APPROVED LAYOUT
L.P.No.: 01/LO/PLG/HMDA/2017
@ ADIBATLA - 6999/- Per Sq.yard
2 KM From ORR
and
DTCP Approved Layout
L.P.No. 5/2008/H
Near Green Industrial Zone
Regional Ring Road
100 Ft. Facing Road.
VIJAYAWADA HIGHWAY
80% Loan Facility Available
9100245785 7702313557

★**స్పాట్ జాయినింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.** పార్ట్ టైం & ఫుల్ టైం అద్భుతమైన అవకాశం ఉపయోగించుకోండి. M/F Age: 20years + Ph: 8333862650/ 7013754623
NT: 192200

★**అంజని వాటర్ ప్రూఫింగ్ బాత్ రూమ్స్**, సైడ్‌వాల్స్, ట్యాంక్స్, వాటర్ రూఫ్స్, స్లాబ్స్, సంప్స్ ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 8074400114.
NT: 192199

★**1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట 2)** ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's Pipe Cleaner వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాప్‌లలో లభించును. ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972
NT: 195319

★**యాదాద్రిలో 699 రూ||కే చ||గ|| (ఫిక్స్)** 300/500 గ|| ఫ్యాంలాండ్స్ (ఫ్రీ రిజి|| + 10సం|| ఫ్రీ ప్లాంటేషన్) మోత్కూర్ రోడ్, WGL హైవే, క్లి|| టై||. Ph: 9000744158/ 9000202540
NT: 195319

★**Home Q. in Best Property Site. Our** Client Plots. Yadagirigutta & Shamshabad EMI 4500/- our Another Site Ads Q. in Buy/Sale anywhere, Happy new year. Ph: 7989849154
NT: 195319

★**యాదగిరిగుట్ట సైదాపురం** YTDA Layout "V.B.Gardens" తక్కువ ధరలో స్థలాలు R.P. ఎస్టేట్స్ Ph: 8179910567/ 9000181116
NT: 195319

★**తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట** దగ్గర్లో Hyd-Wgl హైవే ఫేసింగ్‌లో కమర్షియల్ & రెసిడెన్షియల్ అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. స్పా|| రి|| లిమిటెడ్ ప్లాట్స్. Cont: 7995593196, 9949388681
NT: 195319

★SGV గ్రూప్ ఆఫ్ కం||ల్లో పర్మినెంట్/టెంపరరీగా పనిచేయుటకు A|| సూ|| వై||, హెల్పర్స్, కం|| ఆపరేటర్స్, టెలికాలర్స్ (M/F) కావలెను. జీ|| 13-17K, రూం+మీల్స్ ఫ్రీ. Q: 7th- డిగ్రీ వ: 18-40 సం||. Ph: 7386391353
NT: 195319

★**త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి,** మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రో|| మాన్పించవచ్చు. సైడ్‌ఎఫెక్ట్స్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666.
NT: 195319

★**ఇబ్రహీంపట్నం "HMDA అప్రూవ్డ్ PLOTS" ORR** రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గరలో "Dream City-2" అతి తక్కువ ధరకే "EMI"లో కలవు. 70%లోన్ సౌకర్యం. Ph: 8522011414/ 8328344329.
NT: 194285

★**జనగాం సిటీలో 1000 చ||గ||ల ప్లాటు 15** లక్షలకే అమ్మకం. చుట్టూ ఫెన్సింగ్‌వేసి ఇవ్వబడును మరియు మా సంస్థలో స్లీపింగ్ పార్ట్‌నర్‌గా పెట్టుబడులు పెట్టి అధికలాభం పొందవచ్చును. సంప్ర||. Ph: 9133391545/ 7729022999.
NT: 194285

★**Wanted Marketing Executives for General** Insurance Broking Company in Telangana All Districts. Send your Resume to Voloinsurance@gmail.com or Cont: 9391612333/9440280660.
NT: 195155

★**న్యూ సిటీ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు** న్యూ సిటీ షాద్‌నగర్ యందు ప్లాట్లు కొనండి. గ|| 2000/- లకు మాత్రమే, పర్ఫెక్ట్ వాస్తు అన్ని సౌకర్యములతో లేఅవుట్లు కలవు. Ph: 9963028612
NT: 195121

★**నూతన సంవత్సర శుభాకాంక్షలతో...** Dr.BRV రాజేంద్రన్ బొప్పాస్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్, JEG ఫిజియో హోం సర్వీస్, DSNR, Hyd. Since 2001. Ph: 9848569337
NT: 195121

★**మీ ఇంట్లోనే డిజిటల్ క్లాస్ రూమ్, CBSE,** ICSE, STATE సిలబస్ LKG to 10th క్లాస్ & ఇంటర్మీడియట్, కేవలం రూ. 1000/- మాత్రమే హోం ట్యూషన్. DSNR, Hyd. Ph: 9848569337
NT: 195121

★**మీన్స్ ఛారిటబుల్** ఓల్డేజ్ హోమ్స్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 9346029991
NT: 189824

★**బంగారం విడిపించబడును.** బ్యాంకుల్లో, మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి కొనబడును. Ph: 9618741767
NT: 189824

★**స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్** P/F 250-500, కంపెనీల్లో హెల్పర్స్, సె||గార్డ్స్ M/F కావలెను. Ph: 8639619035/ 7659892230
NT: 189824

★**బ్యాంకులో ఉన్న మీ** బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. Ph: 7675065399
NT: 189824

★**మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు** సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th to 10th, ITI, ఇంటర్, S: 18K TO 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరంలేదు. Ph: 9502428163/ 7793973822
NT: 189824

★**నాగోల్ మెట్రోస్టేషన్, బండ్లగూడ దగ్గరలో** 4 లైన్స్ మెయిన్‌రోడ్, గేటెడ్ కమ్యూనిటీ, డీలక్స్, INDP హౌసెస్ 85% బ్యాంక్ లోన్. సంప్ర: Ph: 7672010980/ 9502364183
NT: 194981

JB'S SERENE CITY
hmda
540 Acres@Ibrahimpatnam
Near Adibatla, on Sagar Highway
LP. NO. 000045/LO/PLG/HMDA/2017
Lp. No. 000071/LO/PLG/HMDA/2017
Beside gurunanak Institutions
Approved Open Plots
WITH BANK LOANS
9392748241

★**నూతన సంవత్సర శుభాకాంక్షలు:** PVR సెక్యూరిటీ సర్వీసెస్ స్త్రీ/పు.లు జీ: 10 to 20 వేలు, హౌ|| కీపింగ్ -11వేలు. 8గం||లు - 12వేలు, Qly 0 to డిగ్రీ. Ph: 9989537007
NT: 194981

★**హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ,** పసుమాముల, అబ్దుల్లాపూర్ మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీ మిత్ర, గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. (నో Brokers). Ph: 7989080956/ 9666912111
NT: 194981

మార్కెటింగ్ సిబ్బంది కావలెను
★**Hyd కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్** మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా (ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wives, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం, స్వయంగా సంప్రదించండి. Ph : 9182642250. www.dipalisuperstores.com.
NT-194063

★ **BB Nagar HMDA Open Plots, Opp:** Side of NIMS Hospital, Bank Loans available, 1 Km from Rly Station, Cont: 9492909249/ 7893176622.
NT-194065

★**కరీంనగర్-హైదరాబాద్ రాజీవ్** రహదారిలో వేగేశ్వరీ కాలేజ్ దగ్గర్లో 605 గ|| స్థలం కేవలం 8 లక్షలు మాత్రమే. Ph: 9908315760/ 7702510312.
NT-194064

★**మధ్య తరగతి వారికి శుభవార్త: 36** నెలల సులభ వాయిదాల్లో ప్లాట్లు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt. Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాటు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి, సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2 గ్రా|| బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రాం, బంగారం పొందండి, ప్రతిరోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. Ph: 9848948919.
NT-194063

YADADRI PLOTS
Surendrapuri -1KM
Yadadri Temple -2KM
Yadadri MMTS -1KM
WGL-H/W -0.5KM
Per Sq.Yd
Rs.3999/-
99499 73873

★జై దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో. గంగపుత్ర, బెస్త, గూండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985.
NT-195084

★489/-కే గజం అతివేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేలో ఫార్మాసిటీ & రీజనల్ రింగ్ రోడ్డుకి దగ్గరలో 100 ఎ||, అన్ని డె||తో ఫామ్ ప్లాట్స్ కలవు. Ph: -7799864445, 8328435107.
NT-195084

★**SC మాల, మాదిగ వివాహ** సంబంధాలకై 4x6 సైజ్ ఫోటో & వివరాలను 7981782162 నెంబర్‌కు వాట్సాప్ చేయండి. వివరాలకు సంప్ర||
NT-195084

★**త్రాగేవారికి తెలియకుండా మందు** మాన్పించబడును. నత్తి, డిప్రెషన్, సెక్స్, ప్రేమ సమస్యలకు అద్భుత పరిష్కారం, చైల్డ్ సైకాలజీ కూడా. Ph: 9246377553.
NT-195084

★**మీ ప్లాట్లపై రెంటు హైదరాబాద్ దగ్గరలో** చౌటుప్పల్ చిట్యాల, భువనగిరి దగ్గరలో ప్లాటు కొని 10 సం|| రెంటు పొందండి. బుల్స్ ఫామింగ్ Pvt.Ltd. Ph: 9000919675.
NT-195445

★**ప్లాటు ఫ్రీ KCR Jana Chit Fund Pvt. Ltd.** కంపెనీలో రూ. 25000 చిట్టి నుండి 10 లక్షల చిట్టి వేసి 121 చ.గ. నుండి ఎకరా వరకు ఫ్రీగా పొందండి. రిజి|| డెవలప్‌మెంట్ చార్జెస్ అదనం, ఏజెంట్లు కావలెను. Ph: 9000919675.
NT-195445

★**ఆదిబట్ల ORR, Nr. కలెక్టరేట్ Fully** Developed HMDA Plot @ 4999/- & శ్రీశైలం హైవే ఫేసింగ్ ఆమన్‌గల్, DTCP Plots@2999/-, Ph: 9849597939.
NT-195445

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ|| 4,80,000/-కే **DTCP** అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. లోన్ : Ph: 8340806578.
NT-195445

★సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! అయినచో మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988.
NT-195445

★**స్వయం ఉపాధి శిక్షణ : మన ఊరు, మన** వస్తువులు, అన్ని రకాల చేతి పనులు నేర్పబడును. మీ ఇంటి వద్దకే పని ఇవ్వబడును. సంప్ర-Hyd-8074094100.
NT-195153

★**ఏజెంట్స్ కావలెను: తీర్థ యాత్రలకు** వెళ్లడానికి ప్రయణికులను సమకూర్చే ఏజెంట్లు/బ్రోకర్స్ కావలెను. సంప్ర- 7702108471/ 9440734701.
NT-195153

★**పేపర్ ప్లేట్ మెషిన్స్ కొత్తవి** అమ్మకమునకు కలవు. నెలకు 15 వేల నుండి 20 వేలు సంపాదించుకోవచ్చు. సంప్ర-9299457279/ 9849222839.
NT-195153

★**Chartered Valuer : Jitender Associates** wishes Happy New Year & Pongal to Our Customers, Friends & Well Wishers. We are panel Valuers-For Banks & H.F.L's. Cont: 9849297759.
NT-195153

★**శ్రీశైలం హైవే ముచ్చర్ల ఫార్మా సిటీకి దగ్గర్లో** గేటెడ్ కమ్యూనిటీలో 70% Bank Loanతో Plots కలవు. న్యూ ఇయర్ Offer 10% Discount కలదు. Ph: 9948446922.
NT-186362

★ **అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును.** వ్యాపారం, విద్య, ఉద్యోగం, పెళ్లి, భార్యా భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. **Cell : 9959148144.**
NT-186362

★ **శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కోయ పూజారి అన్ని విషయాలు ఫోన్‌లో** స్వయంగా చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్య భర్తల మధ్య అనుమానాలు, ప్రేమ, పెళ్ళి, సంతానం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, అన్ని సమస్యలకు శక్తి పూజలు చేయబడును. సెల్ : **9949243621.**
NT-186362

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్కీ నెంబర్ వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : **9959896622.**
NT-186362

★**శివ మ్యారేజ్ బ్యూరో** అన్నికులాల వారికి పెళ్ళి సంబంధం కుదుర్చబడును. సెల్ నెం. Ph: 7799440079.
NT: 186362

★**1) కుళాయిలలో నీరు తక్కువగా వచ్చుట, 2) ఓవర్ హెడ్** ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుళాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులో లభించును, ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972.
NT-186362

★**శ్రీ లక్ష్మీ బోర్ వెల్స్ $6^{1/2}$-2000 fts,** 5''-900 fts, $4^{1/2}$-600fts, న్యూ లేటెస్ట్ హైపవరింగ్ డ్రిల్లింగ్, రిబోర్ ఫ్లషింగ్. ఫోన్: 7997830006/7997830007.
NT-186362

★**మేడ్చల్ హైవే ఫేసింగ్ HMDA** అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో Open Plots కలవు. సం|| 9959875653/ 8885444432.
NT-186362

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కల్వకుర్తి

ntnews.com ntngkl.com

బాధ్యతగా పనిచేస్తేనే గుర్తింపు

- డీఎస్పీ ఎల్‌సీ నాయక్
- పదవీ విరమణ పొందిన ఏఎస్‌ఐ రాజయ్యకు ఘన సన్మానం

వెల్దండ : ఉద్యోగి బాధ్యతగా విధులు నిర్వర్తించినప్పుడే సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని కల్వకుర్తి డీఎస్పీ లావుడ్యా చత్రియానాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్‌లో వెల్దండ ఏఎస్‌ఐగా పని చేస్తున్న రాజయ్య పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజయ్యను డీఎస్పీ ఎల్‌సీ నాయక్‌తో పాటు సీఐ గిరికుమార్, కల్వకుర్తి సీఐ మల్లికార్జున్‌రెడ్డి, ఎస్‌ఐలు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పని చేసినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. పదవీ విరమణ అనంతరం ప్రజలకు గుర్తుండేలా సమాజ సేవకు అంకితం కావాలని రాజయ్యకు సూచించారు. కార్యక్రమంలో వెల్దండ, వంగూర్, ఊర్కొండ ఎస్‌ఐలు రామ్మూర్తి, వీరబాబు, బాలకృష్ణ, సిబ్బంది సత్తిరెడ్డి, అర్జున్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, రవి, నాగయ్య, ఎస్‌ఎస్ రెడ్డి, నాయకులు భూపతిరెడ్డి, మోహనరెడ్డి, శంకర్‌నాయక్, నెంటరాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.



ఏఎస్‌ఐ రాజయ్యను సన్మానిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎస్‌ఐలు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డిస్ట్రిక్ గవర్నర్, సభ్యులు

వాసవీ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో ఆదివారం వాసవీక్లబ్ ఆధ్వర్యంలో 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వాసవీక్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ జూలూరి రమేశ్‌బాబు ఆవిష్కరించారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని రమేశ్‌బాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ హరికృష్ణ, కోశాధికారి రమేశ్, సురేశ్, మనోహర్, లింగం, వాసవీక్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్, వాసవీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : పట్టణంలోని స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 155వ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జయంతి ఉత్సవాలలో భాగంగా ఈ నెల 8న పాఠశాల, కళాశాల విద్యార్థులకు చిత్రలేఖనంపై ప్రత్యేక తరగతి, 9న కవిత్వంపై పోటీలు, 12న వివేకానంద జయంతి ఉత్సవాలు, బహుమతుల ప్రధానం కార్యక్రమం ఉంటుందన్నారు. వివరాల కోసం 99663 95037, 8297299422 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

కొట్రలో ఘనంగా గ్యార్మీ వేడుకలు

వెల్దండ : మండలంలోని కొట్ర గ్రామంలో ఆదివారం గ్యార్మీ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గందంతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కాంగ్రెస్ యువనేత చీమర్ల అర్జున్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజుచారి, రవూఫ్, దస్తగిరి, బషిరొద్దీన్, హారీఫ్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం

ప్రమాదకరంగా మారిన గుంతలు

కల్వకుర్తి రూరల్ : మండలంలోని మార్చాల గ్రామ సమీపంలోని కల్వకుర్తి– జడ్చర్ల ప్రధాన రహదారిపై బ్రిడ్జి వద్ద , సత్యసాయినగర్ కాలనీ సమీపంలోని మూలమలుపు వద్ద రహదారికి ఇరువైపులా ఏర్పడిన గోతులను పూడ్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గతంలో కురిసిన వర్షాల వల్ల రహదారులపై పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయని, వాహనాల రద్దీతో అవికాస్త గోతులుగా రోడ్డు నిండుగా విస్తరించడంతో ప్రమాదాలకు నిలయాలుగా మారాయని వాహనదారులు పేర్కొంటున్నారు. ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చివేయించాలని కోరుతున్నారు.



మార్చాల గ్రామ సమీపంలో బ్రిడ్జి వద్ద ఏర్పడిన గుంతలు

పన్ను రద్దు చేయడం హర్షణీయం



మాట్లాడుతున్న గౌడ సంక్షేమ సంఘం నాయకులు

చారకొండ : గీతా కార్మికులకు భారంగా మారిన తాటి చెట్టు పన్నును రద్దు చేస్తామని తెలంగాణ ఎక్సైజ్ మంత్రి పద్మారావు గౌడ్ ప్రకటించడం హర్షనీయమని చారకొండ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సవారు జంగయ్య, గౌరవ అధ్యక్షుడు నారయ్య, జిల్లా నాయకులు గురువయ్యగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చెట్టు పన్నును చెల్లించలేక గీతా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పన్నును రద్దు చేయాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించామని పేర్కొన్నారు. చారకొండలో కార్మికులు చెట్టు పన్ను చెల్లించలేకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు లైసెన్స్‌లు రెన్యూవల్ చేయలేదన్నారు. దీంతో ప్రభుత్వం నుంచే వచ్చే ఫించన్, ఎక్స్‌గ్రేషియా రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నార్నారు. ప్రభుత్వం చెట్టు పన్నును రద్దు చేయడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 2.16 లక్షల మందికి, చారకొండలో 500 మంది గీతా కార్మికులకు ప్రయోజనం చేకూరనుందని వారు పేర్కొన్నారు. అలాగే టీఎఫ్‌టీ లైసన్స్‌లను తొలగించి సొసైటీ సభ్యులుగా గుర్తించి గుర్తింపు కార్డులు అందజేస్తామని నిర్ణయించడం గీతా కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. గీతా కార్మికులకు మేలు జరిగేలా తీసుకున్న నిర్ణయాన్ని త్వరగతిన అమలు చేయాలని కోరారు. అలాగే గీతా కార్మికులపై ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను, వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఆనందంగౌడ్, వెంకటేష్, మల్లేష్‌గౌడ్, సంతోష్‌గౌడ్, అంజిగౌడ్, సైదులు గౌడ్, పాండుగౌడ్ పాల్గొన్నారు.

గోళి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానించిన.. ఎమ్మెల్సీ కశిరెడ్డి



శ్రీనివాస్‌రెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న ఎమ్మెల్సీ

వెల్దండ : టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోళి శ్రీనివాస్‌రెడ్డిని ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం ఘనంగా సన్మానించారు. మండలంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన తాలుకా రెడ్డి సేవా సమితి సర్వసభ్య సమావేశంలో గోళి శ్రీనివాస్‌రెడ్డిని ఎమ్మెల్సీ కశిరెడ్డి శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భూపతిరెడ్డి, రెడ్డి సేవా సమితి తాలుకా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఘన సన్మానం

కల్వకుర్తి టౌన్ : జాతీయ స్థాయి పెంకాక్ సెలాట్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన తెలంగాణ క్రీడాకారులను తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఘనంగా సన్మానం జరిగింది. ఈ నెల 27, 28తేదీల్లో ముంబాయిలో జరిగిన పోటీలలో సిల్వర్ మెడల్ సాధించి స్వరాష్ట్రానికి చేరారు. ఆదివారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న బృందాన్ని తెలంగాణ విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముమ్మందు క్రీడల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జాగృతి సభ్యులు, క్రీడాకారులు యోగేష్, మదన్, రాజు, సతీష్, కిరణ్‌నాయక్, ఆరీఫ్, సతీష్, సురేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో జాగృతి సభ్యులు

ముమ్మరంగా భూ వివరాలు కంప్యూటరీకరణ

కల్వకుర్తి రూరల్ : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం రెవెన్యూ అధికారులు భూ ప్రక్షాళన ద్వారా సేకరించిన వివరాలను కంప్యూటరీకరణ నిర్వహిస్తున్నారు. కంప్యూటరీకరణ పనులను తహసీల్దార్ మంజుల వీఆర్‌వోలతో కలిసి నమోదు చేయిస్తున్నారు. కంప్యూటరీకరణకు డిసెంబర్ 31 గడువుగా ఉన్నతాధికారులు నిర్ణయించడంతో అధికారులు సూచించిన గడువులోగా కంప్యూటరీకరణ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. భూ ప్రక్షాళనకు సంబంధించిన వివరాలలో ఎలాంటి తప్పులు లేకుండా కంప్యూటరీకరణ చేసేందుకు కృషి చేస్తునట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీ హరీందర్‌రెడ్డి, ఆర్ఐ శశిధర్‌రావు, వీఆర్‌వోలు పాల్గొన్నారు.



కంప్యూటరీకరణ పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్

పత్తి ట్రాక్టర్ బోల్తా : మహిళకు గాయాలు

చారకొండ : అధిక లోడుతో వెళ్తున్న పత్తి ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని తిమ్మాయిపల్లిలో చోటుచేసుకుంది. ఆదివారం మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన బిక్షపతియాదవ్‌కు చెందిన పత్తి ట్రాక్టర్ కల్వకుర్తి–దేవరకొండ ప్రధాన రహదారిపై తిమ్మాయిపల్లి బస్‌స్టాప్ వద్ద అదుపు తప్పి బోల్తాపడింది. ఆ సమయంలో బస్సు కోసం వేచివున్న తిమ్మాయిపల్లి ఎంపీటీసీ నాయిని చరిత, ఆమె ఇద్దరి పిల్లలపై ట్రాక్టర్ పడి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే గ్రామస్తులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.





ఆధార్ ఉంటేనే ఎరువులు

- అక్రమాలకు చెక్
- జనవరి 1 నుంచి పకడ్బందీగా..
- రైతులకు ఎరువులు అందితేనే రాయితీ
- డీలర్ల ఇష్టారాజ్యానికి కళ్లెం...

నాగర్‌కర్నూల్ టౌన్: ఎరువుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ సర్కారు ఆధార్‌ను లింక్ చేస్తున్నది. ఈ నెల 25 నుంచి ఆన్‌లైన్ విక్రయ విధానాన్ని ప్రవేశపెట్టింది. రైతులు విచ్చలవిడిగా ఫర్టిలైజర్స్ వాడుతుండటంతో పర్యావరణానికి హాని కలుగుతున్నది. దీంతోపాటు డీలర్లు అధిక ధరలతో పాటు ఎరువులను ఇతర రంగాలకు మళ్లిస్తుండటంతో సబ్సిడీ సొమ్ము పక్కదారి పడుతోంది. దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 14 జిల్లాల్లో ఆన్‌లైన్ విధానం ప్రారంభించింది. తెలంగాణలో రంగారెడ్డి జిల్లాలో విజయవంతంగా అమలవుతుంది. మన జిల్లాలో జనవరి 1 నుంచి రైతులు ఎరువులు కొనాలంటే తప్పనిసరిగా ఆధార్‌కార్డు నెంబర్‌ను వెంట తీసుకువెళ్లాల్సి ఉంటుంది. జిల్లాలో మొత్తం 120 ఎరువుల విక్రయ దుకాణాలు ఉండగా, వాటికి వ్యవసాయ శాఖ ఈ-పాస్ మిషన్లను ఇప్పటికే అందజేసింది. ఈ మిషన్లను వాడే విషయంలో డీలర్లకు ప్రత్యేక శిక్షణను ఇచ్చింది. ఆన్‌లైన్ విధానంపై వ్యవసాయ శాఖ అన్ని మండలాల వారీగా రైతులకు సదస్సులు ఏర్పాటు చేసి వారి సందేహాలను నివృత్తి చేస్తోంది. దీని వల్ల ఏ రైతు ఏ మేరకు ఎరువులు వినియోగిస్తున్నాడనేది సైతం స్పష్టంగా తెలుసుకోవడానికి వీలవుతుంది. అన్నదాతలు భూసార పరీక్షలు చేయించుకుని అవసరం మేరకే ఎరువులు వినియోగిస్తారనే ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

వ్యవసాయ శాఖలో అతిపెద్ద విప్లవం రానున్నది. ఇప్పటికే యాంత్రీకరణ సేద్యంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. పంట పండించేందుకు రైతులు విచ్చలవిడిగా రసాయనిక ఎరువులను వాడుతూ పర్యావరణానికి పెనుముప్పు తెస్తున్నారు. ఎరువుల తయారీకి ప్రభుత్వం ఏటా వందల కోట్ల రూపాయలను సబ్సిడీ రూపంలో ఆయా కంపెనీలకు చెల్లిస్తున్నది. దీని ద్వారా కోట్లాది రూపాయల ప్రజాధనం దళారులపాలవుతున్నది. ఈ అడ్డగోలు వ్యవస్థను అరికట్టేందుకు ప్రభత్వం నడుం బిగించింది. దేశంలో ప్రధాన వనరులైన వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వం సరాఫరా చేసే ఎరువులను అటు రిటేల్, హోల్‌సేల్ డీలర్లు పక్కదారి పాట్టిస్తూ డిమాండ్ ఉన్నచోట ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. డీలర్లు మాత్రం రైతులకు కాకుండా వందలాది లారీల ఎరువులను ఇతర రంగాలకు మళ్లిస్తూ కోట్లది రూపాయలు గడిస్తున్నారు. ఈ అక్రమ దందాకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతోంది.

ఆధార్ ఉంటేనే ఎరువులు..

డీలర్ నుంచి ఆయా కంపెనీల ఎరువులను కొనాలంటే రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. దుకాణదారు తన వద్ద ఉన్న ఈ-పాస్ మిషన్‌లో రైతు ఆధార్ నంబర్‌ను ఎంటర్ చేసి అ తడి వేలిముద్రను తీసుకుంటా డు. ఒకవేళ రైతు వెళ్లకుండా తన ప్రతినిధిని పంపినా అతని ఆధార్ కార్డు ఉండాల్సిందే. రైతుకు ఎరువు ముట్టిందని ఆన్‌లైన్‌లో చూసుకున్నాకే ఆయా కంపెనీలకు రాయితీ డబ్బులను ప్రభుత్వం విడుదల చేస్తుంది. జిల్లాలోని ఎరువుల విక్రయ దుకాణాలు ఈ-పాస్ మిషన్లను వ్యవసాయ శాఖ ఇప్పటికే సరఫరా చేసింది. నేటి నుంచి నేరుగా బెనిఫిషరీట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానంతోనే ఎరువుల అమ్మకాలు జరగానున్నాయి.

రైతులకు శిక్షణ కార్యక్రమం..

ఈ-పాస్ మిషన్లను వాడే విషయంలో ఇప్పటికే జిల్లాలోని డీలర్లందరికీ ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. పాయింట్ ఆఫ్ సేల్ (పీవోఎస్) మిషన్లను కూడా అందజేశారు. ప్రయోగాత్మకంగా ఇప్పటికే చాలా మంది డీలర్లు వినియోగిస్తున్నారు. ప్రస్తుతం రైతుల్లో ఉన్న అపోహాలు తొలగించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు అన్ని మండలాల వారీగా రైతు సదస్సులు ఏర్పాటు చేసి ఈ-పాస్ మిషన్ల వినియోగంపై వివరిస్తున్నారు. దీని వల్ల ఏ రైతు ఏ మేరకు ఎరువు వినియోగిస్తున్నాడనేది సైతం స్పష్టంగా తెలుసుకోవడానికి వీలు అవుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్లాస్టర్లలో భూసార పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. భూసార పరీక్షలు చేయించుకున్నాక రైతుకు అవసరం మేరకే ఎరువులు అందిస్తారు. అవగాహన లేకుండా విచ్చలవిడిగా వాడుతున్న ఎరువుల మూలంగా అన్నదాతలు అప్పుల పాల వడంతో పాటు భూమిలో సారం కూడా తగ్గిపోతున్నది.



ఎరువుల దుకాణంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న ఎరువులు

నిరంతర వెలుగులు

నాగర్‌కర్నూల్ రూరల్: పాత ఏడాది అర్ధరాత్రి.. కొత్త ఏడాది తొలి క్షణం.. అద్భుత కార్యం ఆవిష్కృతమైంది. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా మొదలైంది. సమయం.. తారీఖు.. నెల.. ఏడాది మారిన (00:00) సమయాన సాగుకు పరిధి లేకుండా విద్యుత్ సరఫరా ఆరంభమైంది. ఇప్పటికే గత నెలలో పలుమార్లు ట్రయల్ రన్ నిర్వహించిన విద్యుత్ అధికారులు.. ప్రభుత్వ ఆదేశాలతో కొత్త ఏడాది ప్రారంభం నుంచి 24 గంటల విద్యుత్ సాగుకు స్విచ్చాన్ చేశారు. దీనికి అవసరమయ్యే పనులను కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 76,401 వ్యవసాయ విద్యుత్ పంపు సెట్లకు ఇక నుంచి 24 గంటలపాటు విద్యుత్ సరఫరా కానున్నది. ఇప్పటికే గృహావసరాలు, ఇతర విభాగాలకు కోతల్లేకుండా కరెంట్ ఇస్తున్నారు. నిన్నటి వరకు వ్యవసాయానికి 9 గంటల కరెంట్ సరఫరా చేయగా.. నేటి నుంచి నిరంతర విద్యుత్ సరఫరా మొదలైంది.

వెక్కిరించిన నోళ్లకు మూత..

''ఏముంది తెలంగాణ ప్రాంతంలో.. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కనీసం కరెంట్ కూడా సక్రమంగా ఉండదు. కోతలతో అల్లాడుతారు..'' అంటూ ఆంధ్రా నేతలతో పాటు మన దగ్గరి ప్రతిపక్ష నేతలు హేళన చేశారు. విద్యుత్ కోతల్లేకుండా సరఫరా చేస్తే.. ఏదో త్యాగాలు చేస్తామంటూ ప్రస్తుత ప్రతిపక్ష నేతలు సవాల్ విసిరారు. హేళన చేస్తూ.. వెక్కిరించిన నోళ్లన్నీ ఇప్పుడు మూతబడ్డాయి. సీఎం కేసీఆర్ విద్యుత్ సరఫరాలో తీసుకుంటున్న నిర్ణయాలు విద్యుత్ సరఫరాలో ముందంజలో నిలిచేలా చేస్తున్నాయి. సీఎం కేసీఆర్ పాలనలో రైతులు రాజులవుతున్నారు. కేసీఆర్ సర్కారు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నది. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఆచరణకెక్కింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత కనీసం బుగ్గ కూడా వెలిగేందుకు కరెంట్ ఉండదంటూ ఎగతాళి చేసిన వారందరికీ చెంపదెబ్బ తగిలింది. ఇప్పటికే వ్యవసాయానికి 9 గంటలు, గృహోప అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్న ప్రభుత్వం.. రైతుల కోసం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. గడువుకు ముందుగా ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించిన అధికారులు.. న్యూ ఇయర్ తొలి సెకన్ నుంచి సాగుకు నిరంతర సరఫరా ప్రారంభించారు.

కరెంట్ కష్టాలకు చెక్..

2014కు ముందు.. కరెంట్ కష్టాలు అన్నీ.. ఇన్ని కావు. ప్రతి రైతు కరెంట్ కోసం రాత్రింబవళ్లు వ్యవసాయ బావుల వద్దే పడిగాపులు కాసేవాళ్లు.. వచ్చీపోయే కరెంట్ కోసం ఎదురుచూసి విద్యుత్ ప్రమాదాలు, మనస్థాపంతో తనువులు చాలించిన సంఘటనలు అనేకం. అంతేకాకుండా హెచ్చు తగ్గులతో వచ్చే కరెంట్‌తో మోటర్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం సాధారణంగా జరిగాయి. ఈ కరెంట్ కష్టాలపై రైతులు ప్రతిసారి ఆందోళన బాట పట్టినా.. రైతులను పట్టించుకున్న ప్రభుత్వాలు లేవు. విడతల వారీగా.. ఫేజ్‌ల వారీగా విద్యుత్ సరఫరా చేసే రోజుల్లో ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని కరెంట్‌తో కర్షకులు అష్టకష్టాలు పడ్డారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. రైతులకు ముందుగా కరెంట్ కష్టాలు తీరాయి. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా మొదలైంది. ఉదయం మొత్తం కొంత కాలం 9 గంటలు నిరంతరాయంగా ఇచ్చినా.. ఆ తర్వాత రైతుల డిమాండ్ మేరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు 6 గంటలు, రాత్రిపూట 3 గంటలు సరఫరా చేస్తున్నారు. వ్యవసాయ విద్యుత్‌తో పాటు గృహోపవసరాల విద్యుత్ సరఫరా మెరుగుపడింది. కనీసం ఐదు నిమిషాలు కూడా కోతల్లేకుండా సరఫరా అవుతున్నది.

ఇప్పుడు నిరంతరం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్టుగా.. 2018 జనవరి ఒకటో తారీఖు నుంచి వ్యవసాయానికి కూడా నిరంతర సరఫరా మొదలైంది. అర్ధరాత్రి దాటిన తర్వాత నిరంతర విద్యుత్‌ను ప్రారంభించారు. ఇక నుంచి రైతులే మోటర్లను బంద్ చేయాలే తప్పా.. విద్యుత్ లేక ఆగిపోవడం అనేది ఉండదు. దీంతో సీఎం కేసీఆర్ మరోసారి రైతు బాంధవుడిగా నిలిచారు.

భారం ఐదు మిలియన్ యూనిట్లు

జిల్లాలో విద్యుత్ శాఖ అధికారుల లెక్కల ప్రకారం 76,401 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2.46 లక్షలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోని పంపుసెట్లకు 9 గంటల చొప్పున ప్రతిరోజూ 13 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వ్యవసాయానికి వినియోగిస్తున్నారు. నిరంతర విద్యుత్ సరఫరాతో రోజుకు 17 మిలియన్ యూనిట్లు వినియెగించాల్సి వస్తుంది. దీని ప్రకారం సాగుకు నిరంతర విద్యుత్ కోసం ఉమ్మడి జిల్లాలో 5 మిలియన్ యూనిట్ల విద్యుత్ అదనపు భారం పడనున్నది. గతంలో నిర్వహించిన ట్రయల్ రన్‌లో ఈ విషయం తేలింది. ఆఖరుగా గతేడాది.. గత నెల 29 నుంచి 30 వరకు ట్రయల్ రన్ నిర్వహించారు. 24 గంటల విద్యుత్ సరఫరాకు అంతా ఒకే చెప్పారు.





24 గంటల విద్యుత్ ఇస్తున్నాం..



ఉమ్మడి జిల్లాలో వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా మొదలుపెట్టాం. గత నెల 29 నుంచి 30 వరకు ట్రయల్ రన్ నిర్వహించాం. సక్సెస్‌గా ఇచ్చాం. న్యూ ఇయర్ ప్రారంభం నుంచి (డిసెంబర్ 31 అర్ధరాత్రి.. జనవరి 1వ తేదీ ప్రారంభం) వ్యవసాయానికి నిరంతర విద్యుత్ మొదలుపెట్టాం. ఇప్పటికే ప్రభుత్వం దానికోసం నిధులు ఇచ్చి, ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశాం. ఆదేశాల ప్రకారం రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశాం. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా కొత్త లైన్లు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశాం..

- రాముడు, ఎస్‌ఈ, మహబూబ్‌నగర్



జిల్లా కేంద్రంలో బేకరీల వద్ద కేక్‌ల కొనుగోలుతో సందడి

కోటి ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి..

- 2017కు వీడ్కోలు..
- 2018 కొత్త సంవత్సరానికి స్వాగతం..
- పాత జ్ఞాపకాలు పదిలం
- కొత్త ఆశలకు స్వాగతం

నాగర్‌కర్నూల్ టౌన్: ''2017 సంవత్సరం తీపి, చేదు జ్ఞాపకాలను మిగిల్చి పోతోంది. పాత సంవత్సరానికి బైబై ఆజ్ఞాపకాలను పదిలంగా వుంచుకుంటూ కొత్త ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పారు నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు. గతేడాది మిగిల్చిన తిరిగిరాని జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ నూతన సంవత్సరానికి నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా నగరంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, చికెట్ ఫ్రై సెంటర్లు, కేక్‌లకోసం బేకరాలు కిక్కిరిసి కనిపించాయి. మధ్య రాత్రి వరకు యువత మేల్కొని వుండి కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. హ్యాపీ న్యూర్ అని చెప్పుకుంటూ కేరింతలు వేశారు. ప్రత్యేకంగా మైకు సౌండ్స్‌ను ఏర్పాటు చేసుకొని నృత్యాలు చేస్తూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఇదిలావుండగా పోలీస్ బాస్‌లు ముందుగా పేర్కొన్న విధంగా అన్నిచోట్ల బందోబస్తు పెట్టడంతో యువతను కాస్త నిరాశకు గురి చేసింది. ఎక్కడి దారులకు అక్కడ కళ్ళె వేసినట్లుగా డ్రంక్ అండ్ డ్రైవ్‌తోపాటు, ప్రధాన వీధుల్లో కాపలాగా వుండడంతో కొంత నిరాశతోనే నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. మొత్తం మీద కొత్త సంవత్సరానికి నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు ఉత్సాహంగా స్వాగతం పలికారు.''

నాగర్‌కర్నూల్ జిల్లాలో యువత కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు చివరి రోజైన డిసెంబర్ 31న విందులు వినోదాలు చేసుకున్నారు. పోలీసులు బయట కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడంతో యువత చేసేదిలేక బ్యాచిలర్స్ రూమ్‌లలో, ఇళ్ళ వద్ద దావత్‌లు చేసుకున్నారు. ఈక్రమంలో మందు, విందులకు చాలా గిరాకే కనిపించింది. మద్యం దుకాణాల వద్ద, చికెట్, మటన్ సీకీల సెంటర్లు, చికెన్ ఫ్రై సెంటర్లు బిజీగా కనిపించాయి. ఇకపోతే స్వీట్స్‌తోనే కాలం గడిపేవారు మాత్రం బేకరీలు, స్వీట్స్ దుకాణాలను అతుక్కుపోయారు. వ్యాపారులు తయారు చేసిన రకరకాల కేక్‌లను ముందుగానే ఆర్డర్స్ ఇచ్చి చేయించుకున్నారు. కేక్‌లపై ఆఫర్లు పక్రటించడంతో ఎగబడి కొనుగోలు చేశారు.

స్వీట్లకు, కేక్‌లకు కిరాకీ...

నూతన సంవత్సరం సందర్భంగా స్వీట్లు, కేక్‌లకు గిరాకీ పెరిగిపోయింది. 2107కు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతున్నట్లుగా కేక్‌లపై రాయించుకొని వెళ్లడం కనిపించింది. దీంతో స్వీట్స్ దుకాణాలు, బేకరీలు యువతీ, యువకుల కొనుగోళ్ళతో కిటకిటలాడాయి. బేకరీల్లోనే కాకుండా ప్రధాన వీధుల్లో అక్కడక్కడ ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేసి కేక్‌లను విక్రయించారు. ఇందుకోసం వ్యాపారులు శనివారం నుంచే కేక్‌లను తయారు చేస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే యువతకు అందించారు. మధ్య రాత్రి వరకు చాలా హోటళ్ళు, బేకరీలు దినుబండారాలను అమ్మడంతో ఫుల్‌గా గిరాకీతో కొనసాగాయి.

కలర్స్‌కోసం ఎగబడిన ఆడపడుచులు...

మహిళలు, యువతులు కలర్స్ కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. కొత్త సంవత్సరం రోజుల తమ ఇళ్ళముందు రంగురంగుల ముగ్గులు ముగ్గులు వేసేందుకు కలర్‌ఫుల్ కలర్స్‌ను కొనుగోలు చేసేందుకు పోటీపడ్డారు. ఇళ్ళ ముందు వేసిన ముగ్గుల చుట్టూ పాత సంవత్సరం 2017కు వీడ్కోలు, కొత్త సంవత్సరం 2018కు స్వాగతం అంటూ ఆకట్టుకునేలా ముగ్గులను వేశారు. జిల్లా కేంద్రంలో కలర్స్ విక్రయాలకోసం చాలా సెంటర్లు వెలువడడంతో గిరాకీ అంతే మాదిరిగా వుండింది.

మద్యం ప్రియులతో దుకాణాల్లో సందడి..

జిల్లా కేంద్రంలోని ఏడు మద్యం దుకాణాల్లో ఏడాది ముగిసిన చివరి రోజు సందడి కనిపించింది. అలవాటు ఉన్న ప్రతి ఒక్కరు ముందుగానే తీసిపెట్టుకునేందుకు బారులు తీరారు. కొందరు ఇదే చివరి రోజంటూ.. మరికొందరు ఈఏడాది చివరి రోజంటూ మందు, విందులతో ఎంజాయ్ చేశారు. ఈక్రమంలో ముందుగానే వేసుకున్న ప్లాన్ ప్రకారం యువత బ్యాచ్‌లుగా ఏర్పడి విందులు చేసుకుంటూ 2017కు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

కనుమరుగైన గ్రీటింగ్ కార్డ్స్..

గతంలో అలంకారమైన గ్రీటింగ్‌ను అందించేందుకు పోటీపడి కొనుగోలు చేసిన యువత రానురాను వాటిని మరిచిపోవడంతో మరుగునపడ్డాయి. పట్టణంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి విక్రయాలు జరుపుతుండేవారు. ఇప్పుడది మరిచిపోయారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యువత, ప్రజలు కూడా మారారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సెల్‌ఫోన్‌ల ద్వారా ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్నారు. దీంతో గ్రీటింగ్ కార్డులు ప్రాధాన్యత తగ్గి ప్రస్తుత అవి అడ్రస్ కూడా లేకుండా పోయాయి.







ఆధార్ ఉంటేనే ఎరువులు

■ అక్రమాలకు చెక్ ■ జనవరి 1 నుంచి పకడ్బందీగా..

■ రైతులకు ఎరువులు అందితేనే రాయితీ ■ డీలర్ల ఇష్టారాజ్యానికి కళ్లెం...

నాగర్‌కర్నూల్ టౌన్: ఎరువుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ సర్కారు ఆధార్‌ను లింక్ చేస్తున్నది. ఈ నెల 25 నుంచి ఆన్‌లైన్ విక్రయ విధానాన్ని ప్రవేశపెట్టింది. రైతులు విచ్చలవిడిగా ఫర్టిలైజర్స్ వాడుతుండటంతో పర్యావరణానికి హాని కలుగుతున్నది. దీంతోపాటు డీలర్లు అధిక ధరలతో పాటు ఎరువులను ఇతర రంగాలకు మళ్లిస్తుండటంతో సబ్సిడీ సొమ్ము పక్కదారి పడుతోంది. దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 14 జిల్లాల్లో ఆన్‌లైన్ విధానం ప్రారంభించింది. తెలంగాణలో రంగారెడ్డి జిల్లాలో విజయవంతంగా అమలవుతుంది. మన జిల్లాలో జనవరి 1 నుంచి రైతులు ఎరువులు కొనాలంటే తప్పనిసరిగా ఆధార్‌కార్డు నెంబర్‌ను వెంట తీసుకువెళ్లాల్సి ఉంటుంది. జిల్లాలో మొత్తం 120 ఎరువుల విక్రయ దుకాణాలు ఉండగా, వాటికి వ్యవసాయ శాఖ ఈ-పాస్ మిషన్లను ఇప్పటికే అందజేసింది. ఈ మిషన్లను వాడే విషయంలో డీలర్లకు ప్రత్యేక శిక్షణను ఇచ్చింది. ఆన్‌లైన్ విధానంపై వ్యవసాయ శాఖ అన్ని మండలాల వారీగా రైతులకు సదస్సులు ఏర్పాటు చేసి వారి సందేహాలను నివృత్తి చేస్తోంది. దీని వల్ల ఏ రైతు ఏ మేరకు ఎరువులు వినియోగిస్తున్నాడనేది సైతం స్పష్టంగా తెలుసుకోవడానికి వీలవుతుంది. అన్నదాతలు భూసార పరీక్షలు చేయించుకుని అవసరం మేరకే ఎరువులు వినియోగిస్తారనే ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

వ్యవసాయ శాఖలో అతిపెద్ద విప్లవం రానున్నది. ఇప్పటికే యాంత్రీకరణ సేద్యంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. పంట పండించేందుకు రైతులు విచ్చలవిడిగా రసాయనిక ఎరువులను వాడుతూ పర్యావరణానికి పెనుముప్పు తెస్తున్నారు. ఎరువుల తయారీకి ప్రభుత్వం ఏటా వందల కోట్ల రూపాయలను సబ్సిడీ రూపంలో ఆయా కంపెనీలకు చెల్లిస్తున్నది. దీని ద్వారా కోట్లాది రూపాయల ప్రజాధనం దళారులపాలవుతున్నది. ఈ అడ్డగోలు వ్యవస్థను అరికట్టేందుకు ప్రభత్వం నడుం బిగించింది. దేశంలో ప్రధాన వనరులైన వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వం సరాఫరా చేసే ఎరువులను అటు రిటేల్, హోల్‌సేల్ డీలర్లు పక్కదారి పాట్టిస్తూ డిమాండ్ ఉన్నచోట ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. డీలర్లు మాత్రం రైతులకు కాకుండా వందలాది లారీల ఎరువులను ఇతర రంగాలకు మళ్లిస్తూ కోట్లది రూపాయలు గడిస్తున్నారు. ఈ అక్రమ దందాకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతోంది.

ఆధార్ ఉంటేనే ఎరువులు..

డీలర్ నుంచి ఆయా కంపెనీల ఎరువులను కొనాలంటే రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. దుకాణదారు తన వద్ద ఉన్న ఈ-పాస్ మిషన్‌లో రైతు ఆధార్ నంబర్‌ను ఎంటర్ చేసి అ తడి వేలిముద్రను తీసుకుంటా డు. ఒకవేళ రైతు వెళ్లకుండా తన ప్రతినిధిని పంపినా అతని ఆధార్ కార్డు ఉండాల్సిందే. రైతుకు ఎరువు ముట్టిందని ఆన్‌లైన్‌లో చూసుకున్నాకే ఆయా కంపెనీలకు రాయితీ డబ్బులను ప్రభుత్వం విడుదల చేస్తుంది. జిల్లాలోని ఎరువుల విక్రయ దుకాణాలు ఈ-పాస్ మిషన్లను వ్యవసాయ శాఖ ఇప్పటికే సరఫరా చేసింది. నేటి నుంచి నేరుగా బెనిఫీషరీట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానంతోనే ఎరువుల అమ్మకాలు జరగానున్నాయి.

రైతులకు శిక్షణ కార్యక్రమం..

ఈ-పాస్ మిషన్లను వాడే విషయంలో ఇప్పటికే జిల్లాలోని డీలర్లందరికీ ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. పాయింట్ ఆఫ్ సేల్ (పీవోఎస్) మిషన్లను కూడా అందజేశారు. ప్రయోగాత్మకంగా ఇప్పటికే చాలా మంది డీలర్లు వినియోగిస్తున్నారు. ప్రస్తుతం రైతుల్లో ఉన్న అపోహలు తొలగించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు అన్ని మండలాల వారీగా రైతు సదస్సులు ఏర్పాటు చేసి ఈ-పాస్ మిషన్ల వినియోగంపై వివరిస్తున్నారు. దీని వల్ల ఏ రైతు ఏ మేరకు ఎరువు వినియోగిస్తున్నాడనేది సైతం స్పష్టంగా తెలుసుకోవడానికి వీలు అవుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్లాస్టర్లలో భూసార పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. భూసార పరీక్షలు చేయించుకున్నాక రైతుకు అవసరం మేరకే ఎరువులు అందిస్తారు. అవగాహన లేకుండా విచ్చలవిడిగా వాడుతున్న ఎరువుల మూలంగా అన్నదాతలు అప్పుల పాలవడంతో పాటు భూమిలో సారం కూడా తగ్గిపోతున్నది.



ఎరువుల దుకాణంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న ఎరువులు

నిరంతర వెలుగులు

నాగర్‌కర్నూల్ రూరల్: పాత ఏడాది అర్ధరాత్రి.. కొత్త ఏడాది తొలి క్షణం.. అద్భుత కార్యం ఆవిష్కృతమైంది. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా మొదలైంది. సమయం.. తారీఖు.. నెల.. ఏడాది మారిన (00:00) సమయాన సాగుకు పరిధి లేకుండా విద్యుత్ సరఫరా ఆరంభమైంది. ఇప్పటికే గత నెలలో పలుమార్లు ట్రయల్ రన్ నిర్వహించిన విద్యుత్ అధికారులు.. ప్రభుత్వ ఆదేశాలతో కొత్త ఏడాది ప్రారంభం నుంచి 24 గంటల విద్యుత్ సాగుకు స్విచ్ఛాన్ చేశారు. దీనికి అవసరమయ్యే పనులను కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 76,401 వ్యవసాయ విద్యుత్ పంపు సెట్లకు ఇక నుంచి 24 గంటలపాటు విద్యుత్ సరఫరా కానున్నది. ఇప్పటికే గృహావసరాలు, ఇతర విభాగాలకు కోతల్లేకుండా కరెంట్ ఇస్తున్నారు. నిన్నటి వరకు వ్యవసాయానికి 9 గంటల కరెంట్ సరఫరా చేయగా.. నేటి నుంచి నిరంతర విద్యుత్ సరఫరా మొదలైంది.

వెక్కిరించిన నోళ్లకు మూత..

''ఏముంది తెలంగాణ ప్రాంతంలో.. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కనీసం కరెంట్ కూడా సక్రమంగా ఉండదు. కోతలతో అల్లాడుతారు..'' అంటూ ఆంధ్రా నేతలతో పాటు మన దగ్గరి ప్రతిపక్ష నేతలు హేళన చేశారు. విద్యుత్ కోతల్లేకుండా సరఫరా చేస్తే.. ఏదో త్యాగాలు చేస్తామంటూ ప్రస్తుత ప్రతిపక్ష నేతలు సవాల్ విసిరారు. హేళన చేస్తూ.. వెక్కిరించిన నోళ్లన్నీ ఇప్పుడు మూతబడ్డాయి. సీఎం కేసీఆర్ విద్యుత్ సరఫరాలో తీసుకుంటున్న నిర్ణయాలు విద్యుత్ సరఫరాలో ముందంజలో నిలిచేలా చేస్తున్నాయి. సీఎం కేసీఆర్ పాలనలో రైతులు రాజులవుతున్నారు. కేసీఆర్ సర్కారు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నది. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఆచరణకెక్కింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత కనీసం బుగ్గ కూడా వెలిగేందుకు కరెంట్ ఉండదంటూ ఎగతాళి చేసిన వారందరికీ చెంపదెబ్బ తగిలింది. ఇప్పటికే వ్యవసాయానికి 9 గంటలు, గృహోప అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్న ప్రభుత్వం.. రైతుల కోసం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. గడువుకు ముందుగా ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించిన అధికారులు.. న్యూ ఇయర్ తొలి సెకన్ నుంచి సాగుకు నిరంతర సరఫరా ప్రారంభించారు.

కరెంట్ కష్టాలకు చెక్..

2014కు ముందు.. కరెంట్ కష్టాలు అన్నీ.. ఇన్ని కావు. ప్రతి రైతు కరెంట్ కోసం రాత్రింబవళ్లు వ్యవసాయ బావుల వద్దే పడిగాపులు కాసేవాళ్లు.. వచ్చీపోయే కరెంట్ కోసం ఎదురుచూసి విద్యుత్ ప్రమాదాలు, మనస్థాపంతో తనువులు చాలించిన సంఘటనలు అనేకం. అంతేకాకుండా హెచ్చు తగ్గులతో వచ్చే కరెంట్‌తో మోటర్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం సాధారణంగా జరిగాయి. ఈ కరెంట్ కష్టాలపై రైతులు ప్రతిసారి ఆందోళన బాట పట్టినా.. రైతులను పట్టించుకున్న ప్రభుత్వాలు లేవు. విడతల వారీగా.. ఫేజ్‌ల వారీగా విద్యుత్ సరఫరా చేసే రోజుల్లో ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని కరెంట్‌తో కర్షకులు అష్టకష్టాలు పడ్డారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. రైతులకు ముందుగా కరెంట్ కష్టాలు తీరాయి. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా మొదలైంది. ఉదయం మొత్తం కొంత కాలం 9 గంటలు నిరంతరాయంగా ఇచ్చినా.. ఆ తర్వాత రైతుల డిమాండ్ మేరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు 6 గంటలు, రాత్రిపూట 3 గంటలు సరఫరా చేస్తున్నారు. వ్యవసాయ విద్యుత్‌తో పాటు గృహోపవసరాల విద్యుత్ సరఫరా మెరుగుపడింది. కనీసం ఐదు నిమిషాలు కూడా కోతల్లేకుండా సరఫరా అవుతున్నది.

ఇప్పడు నిరంతరం..

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా.. 2018 జనవరి ఒకటో తారీఖు నుంచి వ్యవసాయానికి కూడా నిరంతర సరఫరా మొదలైంది. అర్ధరాత్రి దాటిన తర్వాత నిరంతర విద్యుత్‌ను ప్రారంభించారు. ఇక నుంచి రైతులే మోటర్లను బంద్ చేయాలే తప్పా.. విద్యుత్ లేక ఆగిపోవడం అనేది ఉండదు. దీంతో సీఎం కేసీఆర్ మరోసారి రైతు బాంధవుడిగా నిలిచారు.

భారం ఐదు మిలియన్ యూనిట్లు

జిల్లాలో విద్యుత్ శాఖ అధికారుల లెక్కల ప్రకారం 76,401 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2.46 లక్షలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోని పంపుసెట్లకు 9 గంటల చొప్పున ప్రతిరోజూ 13 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వ్యవసాయానికి వినియోగిస్తున్నారు. నిరంతర విద్యుత్ సరఫరాతో రోజుకు 17 మిలియన్ యూనిట్లు వినియెగించాల్సి వస్తుంది. దీని ప్రకారం సాగుకు నిరంతర విద్యుత్ కోసం ఉమ్మడి జిల్లాలో 5 మిలియన్ యూనిట్ల విద్యుత్ అదనపు భారం పడనున్నది. గతంలో నిర్వహించిన ట్రయల్ రన్‌లో ఈ విషయం తేలింది. ఆఖరుగా గతేడాది.. గత నెల 29 నుంచి 30 వరకు ట్రయల్ రన్ నిర్వహించారు. 24 గంటల విద్యుత్ సరఫరాకు అంతా ఒకే చెప్పారు.



24 గంటల విద్యుత్ ఇస్తున్నాం..



ఉమ్మడి జిల్లాలో వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా మొదలుపెట్టాం. గత నెల 29 నుంచి 30 వరకు ట్రయల్ రన్ నిర్వహించాం. సక్సెస్‌గా ఇచ్చాం. న్యూ ఇయర్ ప్రారంభం నుంచి (డిసెంబర్ 31 అర్ధరాత్రి.. జనవరి 1వ తేదీ ప్రారంభం) వ్యవసాయానికి నిరంతర విద్యుత్ మొదలుపెట్టాం. ఇప్పటికే ప్రభుత్వం దానికోసం నిధులు ఇచ్చి, ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశాం. ఆదేశాల ప్రకారం రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశాం. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా కొత్త లైన్లు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశాం..

- రాముడు, ఎస్‌ఈ, మహబూబ్‌నగర్



జిల్లా కేంద్రంలో బేకరీల వద్ద కేక్‌ల కొనుగోలుతో సందడి

కోటి ఆశలతో.. కొత్త సంవత్సరంలోకి..

■ 2017కు వీడ్కోలు..

■ 2018 కొత్త సంవత్సరానికి స్వాగతం..

■ పాత జ్ఞాపకాలు పదిలం

■ కొత్త ఆశలకు స్వాగతం

నాగర్‌కర్నూల్ టౌన్: ''2017 సంవత్సరం తీపి, చేదు జ్ఞాపకాలను మిగిల్చి పోతోంది. పాత సంవత్సరానికి బైబై ఆజ్ఞాపకాలను పదిలంగా వుంచుకుంటూ కొత్త ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం చెప్పారు నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు. గతేడాది మిగిల్చిన తిరిగిరాని జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ నూతన సంవత్సరానికి నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా నగరంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, చికెట్ ఫ్రై సెంటర్లు, కేక్‌లకోసం బేకరాలు కిక్కిరిసి కనిపించాయి. మధ్య రాత్రి వరకు యువత మేల్కొని వుండి కేక్‌లు కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. హ్యాపీ న్యూర్ అని చెప్పుకుంటూ కేరింతలు వేశారు. ప్రత్యేకంగా మైకు సౌండ్స్‌ను ఏర్పాటు చేసుకొని నృత్యాలు చేస్తూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఇదిలావుండగా పోలీస్ బాస్‌లు ముందుగా పేర్కొన్న విధంగా అన్నిచోట్ల బందోబస్తు పెట్టడంతో యువతను కాస్త నిరాశకు గురి చేసింది. ఎక్కడి దారులకు అక్కడ కళ్ళె వేసినట్లుగా డ్రంక్ అండ్ డ్రైవ్‌తోపాటు, ప్రధాన వీధుల్లో కాపలాగా వుండడంతో కొంత నిరాశతోనే నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. మొత్తం మీద కొత్త సంవత్సరానికి నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు ఉత్సాహంగా స్వాగతం పలికారు.''

నాగర్‌కర్నూల్ జిల్లాలో యువత కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు చివరి రోజైన డిసెంబర్ 31న విందులు వినోదాలు చేసుకున్నారు. పోలీసులు బయట కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడంతో యువత చేసేదిలేక బ్యాచిలర్స్ రూమ్‌లలో, ఇళ్ళ వద్ద దావత్‌లు చేసుకున్నారు. ఈక్రమంలో మందు, విందులకు చాలా గిరాకే కనిపించింది. మద్యం దుకాణాల వద్ద, చికెట్, మటన్ సీకీల సెంటర్లు, చికెన్ ఫ్రై సెంటర్లు బిజీగా కనిపించాయి. ఇకపోతే స్వీట్స్‌తోనే కాలం గడిపేవారు మాత్రం బేకరీలు, స్వీట్స్ దుకాణాలను అతుక్కుపోయారు. వ్యాపారులు తయారు చేసిన రకరకాల కేక్‌లను ముందుగానే ఆర్డర్స్ ఇచ్చి చేయించుకున్నారు. కేక్‌లపై ఆఫర్లు పక్రటించడంతో ఎగబడి కొనుగోలు చేశారు.

స్వీట్లకు, కేక్‌లకు కిరాకీ...

నూతన సంవత్సరం సందర్భంగా స్వీట్లు, కేక్‌లకు గిరాకీ పెరిగిపోయింది. 2107కు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరం 2018కి స్వాగతం పలుకుతున్నట్లుగా కేక్‌లపై రాయించుకొని వెళ్లడం కనిపించింది. దీంతో స్వీట్స్ దుకాణాలు, బేకరీలు యువతీ, యువకుల కొనుగోళ్ళతో కిటకిటలాడాయి. బేకరీల్లోనే కాకుండా ప్రధాన వీధుల్లో అక్కడక్కడ ప్రత్యేకంగా కౌంటర్లను ఏర్పాటు చేసి కేక్‌లను విక్రయించారు. ఇందుకోసం వ్యాపారులు శనివారం నుంచే కేక్‌లను తయారు చేస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే యువతకు అందించారు. మధ్య రాత్రి వరకు చాలా హోటళ్ళు, బేకరీలు దినుబండారాలను అమ్మడంతో ఫుల్‌గా గిరాకీతో కొనసాగాయి.

కలర్స్‌కోసం ఎగబడిన ఆడపడుచులు...

మహిళలు, యువతులు కలర్స్ కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు. కొత్త సంవత్సరం రోజుల తమ ఇళ్ళముందు రంగు రంగుల ముగ్గులు ముగ్గులు వేసేందుకు కలర్‌ఫుల్ కలర్స్‌ను కొనుగోలు చేసేందుకు పోటీపడ్డారు. ఇళ్ళ ముందు వేసిన ముగ్గుల చుట్టూ పాత సంవత్సరం 2017కు వీడ్కోలు, కొత్త సంవత్సరం 2018కు స్వాగతం అంటూ ఆకట్టుకునేలా ముగ్గలను వేశారు. జిల్లా కేంద్రంలో కలర్స్ విక్రయాలకోసం చాలా సెంటర్లు వెలువడడంతో గిరాకీ అంతే మాదిరిగా వుండింది.

మద్యం ప్రియులతో దుకాణాల్లో సందడి..

జిల్లా కేంద్రంలోని ఏడు మద్యం దుకాణాల్లో ఏడాది ముగిసిన చివరి రోజు సందడి కనిపించింది. అలవాటు ఉన్న ప్రతి ఒక్కరు ముందుగానే తీసిపెట్టుకునేందుకు బారులు తీరారు. కొందరు ఇదే చివరి రోజంటూ.. మరికొందరు ఈఏడాది చివరి రోజంటూ మందు, విందులతో ఎంజాయ్ చేశారు. ఈక్రమంలో ముందుగానే వేసుకున్న ప్లాన్ ప్రకారం యువత బ్యాచ్‌లుగా ఏర్పడి విందులు చేసుకుంటూ 2017కు వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

కనుమరుగైన గ్రీటింగ్ కార్డ్స్..

గతంలో అలంకారమైన గ్రీటింగ్‌ను అందించేందుకు పోటీపడి కొనుగోలు చేసిన యువత రానురాను వాటిని మరిచిపోవడంతో మరుగునపడ్డాయి. పట్టణంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి విక్రయాలు జరుపుతుండేవారు. ఇప్పుడది మరిచిపోయారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యువత, ప్రజలు కూడా మారారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సెల్‌ఫోన్‌ల ద్వారా ఫేస్‌బుక్, వాట్సప్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్నారు. దీంతో గ్రీటింగ్ కార్డులు ప్రాధాన్యత తగ్గి ప్రస్తుత అవి అడ్రస్ కూడా లేకుండా పోయాయి.



For Feedback... vijetha.nt@gmail.com

విజేత

JUNIOR INTER ENGLISH

Hurrah! We won the match

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



GRAMMAR

SILENT CONSONANTS

1) Kneel 2) Sight 3) Saw
4) Walk 5) Calm 6) Alms
7) Fight 8) Malign 9) Eight
10) Neighbour 11) High 12) Knees
13) Show 14) Hour 15) Frown
16) Answer 17) Dawn 18) Eighty
19) Soften 20) Night 21) Balm
22) Often 23) Foreign 24) Arms
25) Neighbour 26) Tomb 27) Dawn
28) Knife 29) Hour
30) Column
31) Wrote 32) Match 33) Hour
34) Poignant 35) Reign 36) Tomb
37) Laughter 38) Morning 39) Eight
40) Grow 41) Morning
42) Growth 43) Down
44) Neighbour 45) Warm 46) Saw
47) Custard 48) High 49) Chalk
50) Ought 51) Surprise
52) Overwhelm 53) Tomorrow
54) Yesterday 55) Sown

PARTS OF SPEECH

1. She is the second Indian to achieve such a ranking, after Prakash Padukone in 1980, and the first Indian woman to do so
2. Though a bright student, Saina was unable to complete Intermediate as the grueling schedule left her with little time to attend classes.
3. Ah! It is raining heavily
4. It did not occur to the dear old lady that it' liberty entitled the passenger to walk down the middle of the road, it also entitled cabdriver to drive on the pavement ....
5. I don't want emissions to stay in the air ....
6. The two simplest and commonest words in any language are "yes" and "no".
7. Liberty is not a personal affair only, but' a social contract,
8. Children are a source of joy to the parents
9. Music draws the attention of everyone.
10. What do you mean?
11. Oh, don't be a fool.
12. Now take a look at me
13. Two other people saw you and started to talk
14. I left home, fairly early in life, as I wanted to pursue my studies in a different, larger town.
15. Ah. What a kingly jest was it to open they palm to a beggar to beg!
16. If I were to speak to my wife at home as carefully as I am speaking to you, she should think that I was going mad.
17. The teacher wrote something slowly on the board today.
18. Many people prefer to be takers rather than givers because they are selfish and greedy.
19. A multi facetedpersonality, Tagore was a writer, musician, painter and educationist.
20. It sounds simple but conveys a valuable message.
21. A little girl of just 12 tells us about a little old man's little game?
22. Yesterday afternoon, my mother took me up to London to see the dentist.
23. 'You've never forgotten what? 'my mother asked sternly.
24. At the tender age of eight, when most children of her age were still fast asleep, a little girl in Hyderabad would get up at 4 am.
25. In 2015 Saina was ranked No.1 in the world by the world Badminton Federation after she clinched the India open BWF super series.
26. A Child prodigy, Sarojini Naidu started writing poetry, early.
27. Sarojini Naidu was the first woman president of the Indian National congress.
28. Many people think that they would be happy if they had a lot of wealth.
29. The story traces the downfall of a man who is overcome by greed.
30. People quite often fight for the rights
31. On the Rule of the Road
32. We must prevent nature from saying farewell.
33. Let's firstly take part in the global debate.
34. "The medal is a short story that fills the reader with a sense of fear and suspense.
35. Almost four years have passed since the incident took place.
36. The rain in Spain Stays mainly in the plain
37. Viraj and mahaima loved each other
38. Whose is this book?
39. It is a costly dress
40. Simla is a cool place
41. There are many shops in our area
42. Parimala walked very fast to the office today
43. Jayakrishna calmliy entered the room
44. Come here now
45. Both srihan and srihith are fond of playing golf
46. He drinks neither tea nor coffee
47. I hurt myself
48. This is not my mobile
49. She is sick but active
50. Hurrah! We won the match

Mention the number of syllables in any four of the following words

1. family 2. Reign
3. One
4. Alas 5. Natural
6. Greeting 7. Clearly
8. Arrive 9. Knit
10. Snow 11. Sharp
12. Perpetrate 13. Avidly
14. Relentless 15. Important
16. Pleasure 17. Freeze
18. Mould 19. Disconcerted
20. tournament 21. Friend
22. Eighteen 23. Synonym
24. Absolute 25. Agitate
26. Quick 27. Insolently
28. Knight 29. Tiger
30. Fuming 31. Measly
32. Googly 33. Moral
34. Ridiculous 35. Delightfully
36. mother 37. Friendly
38. Dictation
39. Corporation
40. Together 41. Moral
42. Praying 43. Arrive
44. Prepare 45. Widow
46. Forgo 47. Scrutiny
48. Stumping 49. Eye ball
50. Spurious 51. Staunch
52. Liberty 53. Friendliest

key

Silent consonants

1. Knee- k 2. Sight- gh
3. Saw- w 4. Walk- l
5. Calm- l 6. Alms- l
7. Fight- gh 8. Malign- g
9. Eight- gh 10. Neighbor- gh, r
11. High- gh 12. Knees- k
13. Show- w 14. Hour- h
15. Frown- w 16. Answer- w
17. Dawn- w 18. Eighty- gh
19. Soften- t 20. Hight- gh
21. Balm- l 22. Often- t
23. Foreigh- g 24. Arms- r
25. Neighbor- gh, r 26. Tomb- b
27. Dawn- w 28. Knife- k
29. Hour- h 30. Column- n
31.Wrote- w, e 32. Match- t
33. Hour- h 34. Poignant- n
35. Reign- g 36. Tomb- b
37. Laughter- gh, r 38. Morning- r
40. Eight- gh 41. Grow- w
42. Growth- w 43. Down- w
44. Neighbour- gh, r 45. Warm- r
46. Saw- w 47. Custard- r
48. High- gh 49. Chalk- l
50. Ought- gh 51. Surpise- r, e
52. Overwhelm- h 53. Tomorrow- w
54. Yesterday- y, r 55. Sown- w

PARTS OF SPEECH

1. She-Pronoun, Second - Adjective, in-preposition, and-Conjuction
2. Though - conjuction, Saina-Noun, left-verb, little-Adjective
3. Ah-Interjection, heavily-Adverb
4. Occur-verb, liberty-noun, down-preposition, middle-Adjective, on-preposition
5. want-verb, in-preposition
6. commonest-Adjective, language-noun
7. Affair-noun, But-conjuction
8. Are-verb
9. Draws-verb, everyone-pronoun
10. You-pronoun
11. Fool-Adjective
12. Now-Adverb
13. Two-Adjective and-conjuction
14. Home-noun, in-preposition, wanted-verb, larger-Adjective
15. Ah-interjection, kingly.......-Adverb, was-verb
16. were-verb, at-preposition, as-conjuction, you-pronoun, mad-Adject
17. wrote-adjective, slowly-adverb, today-Adverb
18. Many-pronoun, prefer-verb, rather-Adverb, because-conjuction selfish-Adjective
19. Faceted-Adjective, personality-noun, musician-noun
20. Sounds-verb, Simple-Adjective, conveys-verb, valuable-Adjective
21. Just-Adjective, about-preposition, little-Adjective
22. yesterday-Adverb, my-adjective, See-verb
23. Never-adverb, what-pronoun, my-adjective, sternly-adverb
24. Tender-Adjective, most-adverb, still-adverb, asleep-adjective
25. Ranked-verb, world-noun, clinched-verb
26. prodigy-noun, poetry-noun, early-adverb
27. first-Adjective, woman-noun
28. many-adverb, think that-verb, if-conjuction, wealth-noun
29. downfall-noun, who-pronoun, overcome-verb
30. quite often-adverb, the-adjective
31. on-preposition, rule-noun
32. must-verb, nature-noun, farewell-noun
33. firstly take-adverb, global-noun
34. short-adjective, fills-verb, with-preposition, fear-verb
35. Almost-Adjective, passed-verb, incident-noun
36. rain-noun, spain stays mainly-adverb, plain-noun
37. Each other-adverb
38. whose-pronoun
39. costly-adverb
40. cool-adjective
41. many-adverb
42. very fast-adverb today-noun
43. calmiy-Adverb
44. here now - adverb
45. both-pronoun, and-conjuction
46. neither-conjuction, nor-conjuction
47. myself-pronoun
48. This-pronoun
49. but-conjuction
50. Hurrah!-Interjection

Syllables

1. family-3 2. reign-3
3. One-1 4. Alas-2
5. Natural-3 6. Greeting-2
7. Clearly-2 8. Arrive-2
9. Knit-1 10. Snow-1
11. Sharp-1 12. Perpetrate-4
13. Avidly-3 14. Relentless-3
15. Important-3 16. Pleasure-2
17. Freeze-1 18. Mould-1
19. Disconcerted-4
20. tournament-3
21. Friend-1 22. Eighteen-2
23. Synonym-3 24. Absolute-3
25. Agitate-3 26. Quick-1
27. Insolently-4 28. Knight-1
29. Tiger-2 30. Fuming-2
31. Measly-2 32. Googly-2
33. Moral
34. Ridiculous-4
35. Delightfully-4 36. mother-2
37. Friendly-2 38. Dictation-3
39. Corporation-4 40. Together-3
41. Moral-2 42. Praying-2
43. Arrive-2 44. Prepare-2
45. Widow-2 46. Forgo-2
47. Scrutiny-3 48. Stumping-2
49. Eye ball-2 50. Spurious-3
51. Staunch-1 52. Liberty-3
53. Friendliest-3

నాగర్‌కర్నూల్
ntnews.com ntngkl.com

నిరుపయోగంగా.. జనరేటర్..!



తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న జనరేటర్

• విద్యుత్ లేని సమయంలో నిలిచిపోతున్న పనులు • పట్టించుకోని అధికారులు

తాడూరు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జనరేటర్ నిరుపయోగంగా ఉంది. ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులు వెచ్చించి ప్రతి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి జనరేటర్ సౌకర్యం కల్పించారు. కరెంట్ లేని సమయంలో ఈ జనరేటర్ ద్వారా పనులు నిలుపుదల కాకుండా యథావిధిగా నడిచేందుకు గానూ ఈ సౌకర్యం కల్పించారు. కనీసం ఈ జనరేటర్‌ను ఇక్కడ నిర్మించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ ఏ ఒక్క రోజు కూడా ఈ జనరేటర్‌ను నడిపించలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిరుపయోగంలో ఉన్న ఈ జనరేటర్ ద్వారా విద్యుత్‌ను వినియోగించుకొని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు కోరుతున్నారు.

ఏఎస్ఐ రాజయ్యకు ఏఎస్పీ సన్మానం

నాగర్‌కర్నూల్ క్రైం : కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న జి.రాజయ్య పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం ఏఎస్పీ జోగుల చెన్నయ్య సన్మానించారు. ఇతను 1986 నుంచి విధులు నిర్వహిస్తూ పలువురి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా రాజయ్య దంపతులకు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సన్మానించారు. పదవీ విరమణ అనంతరం అతని జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వుండాలని కోరారు. అనంతరం పదవీ విరమణ పొందిన రాజయ్యను ప్రభుత్వ వాహనంలో ఇంటికి పంపించారు. కార్యక్రమంలో ఎస్ఐలు వెంకట్‌రెడ్డి, పురుషోత్తం, ఆర్ఎస్ఐ తిరుపతి, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు గునవర్ధన్ ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాజయ్య దంపతులను సన్మానిస్తున్న ఏఎస్పీ

ఫీజులను నియంత్రించాలి

తిమ్మాజిపేట : రాష్ట్రంలో ప్రవేటు విద్యా సంస్థలలో ఫీజులను నియంత్రించాలని స్టూడెంట్స్ ఫర్ రైటు ఎడ్యూకేషన్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు గిద్దేరాజు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రవేటు పాఠశాలలు, కాలేజీలలో బడుగుబలహీన వర్గాల పిల్లలు చదువుకోలేనంతగా ఉన్నాయని అన్నారు. ఫీజులపై తిరుపతిరావు ఇచ్చిన నివేదిక ప్రజలకు వ్యతిరేఖంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఫీజుల పెంచాలనడం సరికాదన్నారు. ఐదేళ్ల ఒక సారి పెంచాలని, ఫీజులు ఐదు వేల నుంచి ముప్పై వేల మధ్య ఉండాలన్నారు. విద్యాహక్కు చట్టాన్ని అమలు పర్చాలని, బలహీన వర్గాల వారికి కార్పోరేట్ సంస్థలలో 25 శాతం ఉచిత విద్య అందించాలన్నారు.

శనైశ్వరుడిని దర్శించుకున్న ఏఎస్పీ

బిజినేపల్లి : మండలంలోని వడ్డెమాన్ గ్రామంలోని శనైశ్వరస్వామిని ఏఎస్పీ జోగుల చెన్నయ్య ఆదివారం దర్శించుకున్నారు. శనైశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నల్లటి వస్త్రాలు ధరించి తీల తైలాభిషేకాలను చేశారు. అనంతరం సమీపంలోని రామలింగేశ్వర ఆలయంలోని శివలింగానికి క్షీరాభిషేకాలను చేశారు. అంతకుముందు ఆలయ సిబ్బంది, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

నేడు అయ్యప్ప స్వామి మహాపడిపూజ

బిజినేపల్లి : మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అయ్యప్ప స్వాముల సేవా సమితి సభ్యులు పులేందర్‌రెడ్డి, శివకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ పడిపూజ సందర్భంగా అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడికి వచ్చే భక్తులకు అన్నదానం చేపట్టనున్నట్లు తెలిపారు.

వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

బిజినేపల్లి : మండలంలోని వట్టెం, పాలెం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారు, అమ్మవార్లకు అభిషేకాలు చేశారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆలయాలకు తెల్లవారుజాము నుంచే భక్తులు చేరుకున్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ప్రదక్షిణలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సందడి రంగారెడ్డి, ఆలయ చైర్మన్ మనుసాని స్వామి పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలి

తెలకపల్లి : మండల కేంద్రంలోని నాగర్‌కర్నూల్–దాసుపల్లి మధ్య గల మట్టి రోడ్డును బీటీ రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. నిరంతరం వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో మట్టిరోడ్డు పూర్తిగా గుంతలు పడి అధ్వానంగా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. చాలా కాలం నుంచి ఈ విషయాన్ని అధికారులకు చెప్పినా ఫలితం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మట్టిరోడ్డును బీటీగా మార్చి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

రథయాత్రను జయప్రదం చేయండి

నాగర్‌కర్నూల్ టౌన్ : ఈ నెల 3వ తేదీన జిల్లా కేంద్రంలోని జడ్పీ మైదానంలో నిర్వహించే పూలే, అంబేద్కర్ జాతర రథయాత్రను విజయవంతం చేయాలని అంబేద్కర్ జాతర కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు ఇందుకు సంబంధించి ఆదివారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో వారు మాట్లాడారు. అంబేద్కర్, పూలే ఆశయాలను ఎస్సీ,ఎస్టీ, బీసీ ప్రజలకు తెలియజేసి, రాజ్యాధికారం వైపు మళ్లించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాంచందర్, ప్రదీప్, వెంకటేష్, ప్రకాష్, తిరుపతయ్య, రవి, లక్ష్మయ్య, పిడికిళ్ళ శ్రీను, అడ్వకేట్ ప్రతాప్‌రాయ్, రవీందర్‌గౌడ్, వెంకటస్వామి, శివప్రసాద్, జెట్టి ధర్మరాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

బిజినేపల్లి : మండల కేంద్రంలో అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఊరేగింపు పురాతన గ్రామంలోని దేవాలయం నుంచి గుట్టపై గల అయ్యప్పస్వామి దేవాలయం వరకు నిర్వహించారు. మేళ, తాళాల మధ్య భజన కీర్తనలు పాడుతూ అయ్యప్ప స్వాములు వైభవోపేతంగా ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహంతో పాటు ఆభరణాలు ఊరేగింపు చేశారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పులేందర్‌రెడ్డి, శివశంకర్, సూరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి


రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM	Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45	ASIAN CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15	ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM	MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50				GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
				ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

భారతీయ సంస్కృతిని కాపాడాలి



మద్యం మానాలని గుడ్డుపై గీసిన చిత్రం

కల్వకుర్తి, నమస్తే తెలంగాణ : భారతీయ సంస్కృతిని కాపాడాలని కోరుతూ.. ఆదివారం కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం శివ కోడిగుడ్డుపై మద్యం మానండి- చెట్టు నాటండి అంటూ చిత్రాలు గీశారు. డిసెంబర్ 31 రోజున మద్యం సేవించి సంబురాలు జరుపుకుంటూ, తాగిన మైకంలో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని శివ ఆందోళన వ్యక్తం చేశాడు. భారతీయ సంస్కృతికి భిన్నంగా జరుపుకునే సంబురాల వల్ల ఎవరికి ఉపయోగం లేదు. అదే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మొక్కలు నాటాలని, మద్యాన్ని మానివేయాలని కోరుతూ గుడ్డుపై చిత్రాలు గీశానని శివ చెప్పారు.



చెట్లు నాటాలని కోరుతూ గీసిన చిత్రం

జనవరి 6న క్రీడాకారులు నివేదించాలి

నాగర్‌కర్నూల్ టౌన్ : జనవరి 7,8తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరగబోయే 4వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో నాగర్‌కర్నూల్ జిల్లా తరుపున పాల్గొనే క్రీడాకారులు జనవరి 6వ తేదీ వరకు తమ నివేదికలను రిపోర్టు చేయాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కార్యదర్శి స్వాములు ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. బిజినేపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాల వద్ద రిపోర్టు చేయాలన్నారు. అండర్-10,12,14 సంవత్సరాలలోపు విభాగాల్లో పాల్గొనే క్రీడాకారులు తమ వయస్సుకు సంబంధించిన జనన ధ్రువీకరణ పత్రాన్ని స్థానిక తహసీల్దార్‌చే తీసుకొని 4 పాస్ ఫొటోలతో కోచ్‌లు పరశురాముడు, శ్రీనుయాదవ్‌లకు రిపోర్టు చేయాలని సూచించారు. వివరాలకు 9490451803, 9666592749 సంప్రదించాలన్నారు.

ఎంపికైన క్రీడాకారుల వివరాలిలా ఉన్నాయి..

అండర్-10 విభాగంలో బాలురు మార్చాలకు చెందిన ఎం.ఈశ్వర్, పి.సాయిరాం, అచ్చంపేటకు చెందిన ఎం.రాఘవేందర్, ఎన్.గణేష్ ఉన్నారన్నారు. అదేవిధంగా బాలికల విభాగంలో అచ్చంపేటకు చెందిన ఎస్.అఖిల, కల్వకుర్తికి చెందిన కె.సింధూజ ఉన్నట్లు పేర్కొన్నారు. వీరు వెంటనే తమ నివేదికను ఈనెల 6వ తేదీలోగా అందజేయాలన్నారు.

యువరైతుకు ప్రసంశలు

తిమ్మాజిపేట : కూరగాయల సాగులో మంచి దిగుబడులు సాధిస్తున్న మండలంలోని ఇప్పలపల్లికి చెందిన యువరైతు చంద్రశేఖర్‌రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. ఆదివారం హైదబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన రైతు పురస్కారాల్లో చంద్రశేఖర్‌రెడ్డిని అభినందించి పుష్పగుచ్చాన్ని అందించారు. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి యువరైతుగా ప్రశంసలు అందించారు.

కణతి తగిలి వ్యక్తికి తీవ్రగాయాలు

- **దవాఖానకు తరలిస్తుండగా మృతి**
- **మృతుడు తలకొండపల్లి మండలం రాంపూర్ వాసి**

అమ్రాబాద్ రూరల్ : హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం కణతి తగిలి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తలకొండపల్లి మండలం రాంపూర్‌కు చెందిన వెంకటేష్ స్నేహితులతో కలిసి ఆదివారం బైకులపై శ్రీశైలం వెళ్లారు. మధ్యాహ్నం మన్ననూర్‌లో భోజనం అనంతరం శ్రీశైలం వెళ్తుండగా మండంలోని వటువర్లపల్లి గ్రామ సమీపంలోని బోరెడ్డిపల్లి మలుపు వద్ద ఆకస్మాత్తుగా కణతి రోడ్డు దాటేందుకు దూకడంతో వెంకటేష్ ఉన్న బైకుకు తగలడంతో అతడి చాతిపై కొమ్ములు కుచ్చుకున్నాయి. దీంతో వెంకటేష్‌కు తీవ్రగాయాలు కాగా.. చికిత్స నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించి అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడితో పాటు శ్రీశైలం వెళ్తున్న వారిలో అతని తమ్ముడు సత్యం, రాజేందర్‌తో పాటు మరో 5మంది ఉన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు మర్రి, గువ్వల

ఫొటో గ్రాఫర్లు సభ్యత్వం పొందాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్
- ఎమ్మెల్యేలచే క్యాలెండర్ ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్ టౌన్ : జిల్లాలో ప్రతి ఫొటో గ్రాఫర్ యూనియన్‌లో సభ్యత్వం తీసుకోవాలని, తద్వారా యూనియన్ ఆధ్వర్యంలో ఫొటో గ్రాఫర్లకు రక్షణ, సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో కలిసి ఆవిష్కరింపజేశారు. అనంతరం ఫొటో గ్రాఫర్లకు వీడియో, ఫొటో కెమెరాలపై కంపెనీ నిపుణులతచే పరిజ్ఞానాన్ని కలిగించారు. అదేవిధంగా ఫొటోగ్రఫీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కాంపిటీషన్లలో ప్రతిభ కనబరిచిన ఫొటో గ్రాఫర్లు నవీన్‌రమేష్, మిత్రరాజును ఎమ్మెల్యే శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నేతాజీగౌడ్, సీనియర్ ఫొటో గ్రాఫర్లు మల్లేష్, గోవర్ధన్, గోపాల్, ప్రసాద్, వీరేందర్‌గౌడ్, శ్రీను, వెంకటేష్, రమేష్, చంద్రమౌళి, శ్రీను పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బల్మూరు : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం మండలంలోని కొండనాగుల సింగిల్‌విండో కార్యాలయం వద్ద కందుల కొనుగోళు కేంద్రాన్ని ఆయన విండో చైర్మన్ చంద్రమోహన్‌తో కలిసి ప్రారంభించారు. రైతులు పండించిన పంటకు ప్రభుత్వ మద్దతు ధర రూ.5450 ప్రకటించడం జరిగిందన్నారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం కేసీఆర్ రైతు రాజు కావాలనే ఉద్దేశ్యంతో ఉచితంగా ఎరువులు, ప్రతి ఎకారకు రూ.4వేలు రైతుల ఖాతాలో జమచేయడం జరుగుందన్నారు. నియోజకవర్గంలోనే అత్యధికకంగా లక్షా 10వేల సంచుల మొక్కజొన్నను కొనుగోళు చేసి రైతులకు రూ.8కోట్లపైగా ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు 24గంటల విద్యుత్, జనవరి 20, 2018 నుంచి రైతులకు పీవోఎస్ ద్వారా ఆధార్‌కార్డుతోనే ఎరువులు, వేలిముద్ర ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన కాంటలో కందులు పోసి తూకం వేశారు. కార్యక్రమంలో డీసీవో శ్రీరాం, మార్కెడ్‌ఫడ్ డీఎం జాన్ సుధాకర్, హక్కా డీఎం గోవర్ధన్‌రెడ్డి, సబ్‌డివిజన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, అచ్చంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ కరుణాకర్‌రావు, జడ్పీటీసీ ధర్మానాయక్, సీఈవో రాజవర్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చుక్కారెడ్డి, సర్పంచులు సల్లెమ్మ, బాలస్వామి, వెంకట్‌నర్సింగ్‌రావు, శివశంకర్, ఎంపీటీసీలు జయ, నర్సయ్య, నాయకులు, విండో సిబ్బంది ఉన్నారు.



కందుల కొనుగోళు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గువ్వల



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి

పేద రెడ్డిల అభ్యున్నతికి..
తోడ్పాటునందిస్తాం

వెల్దండ : రాష్ట్రంలో ఉన్న పేద రెడ్డి కులస్థుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటునందిస్తుందని శాసన మండలి సభ్యులు కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం వెల్దండ మండలంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన రెడ్డి సేవా సమితి తాలూకా సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణరెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాలూకా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత ఏడాది రెడ్డి భవన్ నిర్మించేందుకు సీఎం కేసీఆర్‌ను 10 ఎకరాల పొలం అడిగితే 15ఎకరాల పొలం ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. రెడ్డిల ఆర్థికాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక తోడ్పాటునందిస్తుందన్నారు. పేద రెడ్డి కుటుంబాలను ఆదుకునేందుకు కల్యాణ లక్ష్మి వర్తింపజేసినుట్ల ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లు లేకపోవడం వల్ల రెడ్డి విద్యార్థులు చదువుకొని ఉద్యోగాలు సాధించేందుకు అనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డి కులంలో అధికంగా రైతులు ఉన్నారని వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. పేద రెడ్డిలకు ఇతర దేశాల్లో ఉన్న ఎన్నారైలు, ధనిక రెడ్డి ఆర్థికంగా తోడ్పాటు నందించాలని కోరారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర నేత గోళి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ...రెడ్డి అంటేనే ఒక భరోసా అన్నారు. పేద రెడ్డిలను ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కల్వకుర్తిలో రెడ్డి సమావేశ మందిరం ఏర్పాటు, రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు, కల్యాణ లక్ష్మి పథకంపై జీవో విడుదల చేయాలని తీర్మాణం చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజితారెడ్డి, వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ మోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భూపతిరెడ్డి, ఐక్యవేదిక రాష్టర అధ్యక్షుడు రాంరెడ్డి, జాగృతి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, తాలుకా ఉపాధ్యక్షుడు ఎన్నం పురుషోత్తంరెడ్డి, జెడ్పీటీసీ రామేశ్వరమ్మ, పావని, రూపం వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి

సేవా పతకం అవార్డు రావడం సంతోషంగా ఉంది..



నాగర్‌కర్నూల్ టౌన్ : లీడింగ్ ఫైర్‌మెన్‌గా సేవా పతకం రావడం సంతోషంగా ఉందని సయ్యద్ ఆరీఫ్ పేర్కొన్నారు.. 1983 లో ఫైర్‌శాఖలో విధులు నిర్వర్థిస్తున్న తనకు తెలంగాణ ప్రభుత్వం సేవా పతకాన్ని అందజేయడం అదృష్టంగా భావిస్తున్నా. గతంలో హైదరాబాద్‌లోని సెక్రటరేట్‌లో ఫైర్‌శాఖలో పని చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాను. ప్రస్తుతం నాగర్ కర్నూల్ ఫైర్ స్టేషన్ లీడింగ్‌ఫైర్‌మెన్‌గా పనిచేస్తున్నాను. ఈ ఏడాది మార్చిలో రిటైర్మెంట్ ఉందని, తన సేవకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం సంతోషదాయకమన్నారు.

రాష్ట్ర సేవా పతకానికి జబ్బార్ ఎంపిక



కొల్లాపూర్, నమస్తే తెలంగాణ : కొల్లాపూర్ అగ్నిమాపక కేంద్రంలో డిప్యూటేషన్‌పై డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.ఎ జబ్బార్‌కు రాష్ట్ర ప్రభుత్వం చేత సేవా పతకానికి ఎంపికయ్యారు. విధి నిర్వాహణలో డ్రైవర్ జబ్బార్ ఉత్తమ సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డును సోమవారం అందించనుంది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన జబ్బార్ 1991లో డ్రైవర్‌గా ఉద్యోగంలో చేరారు. ముందుగా ఈయన నాగర్‌కర్నూల్, నారాయణపేట, అచ్చంపేటలో విధులు నిర్వహిస్తూ కొల్లాపూర్‌కు డిప్యూటేషన్‌పై వచ్చారు.

రామకృష్ణకు ఉత్తమ సేవా పతకం



ఆత్మకూరు, నమస్తే తెలంగాణ : ఆత్మకూరు ఫైర్ స్టేషన్‌లో లీడింగ్ ఫైర్ అధికారిగా (జమేదార్) బాధ్యతలు నిర్వర్తిస్తున్న రామకృష్ణకు ఉత్తమ సేవా పతకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రత్యేక రక్షణ బలగం, అగ్నిమాపక శాఖ సేవా పథకాలను రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 30న ప్రకటించింది. ఆత్మకూరు అగ్నిమాపక కేంద్రంలో గత ఆర్నెళ్లుగా డిప్యూటేషన్‌పై జమేదార్‌గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణకుప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. అగ్నిమాపక శాఖ పోలీస్ సేవా పథకం అవార్డును ప్రకటిస్తూ జీవో నంబర్ 136ను జారీ చేసింది. రాష్ట్రం మొత్తంలో 14 మందికి ఈ అవార్డులు ప్రకటించగా ఆత్మకూరు నుంచి రామకృష్ణ ఈ అవార్డును పొందారు. ఈయన పోస్టింగ్ అచ్చంపేటలో ఉండగా ఆత్మకూరులో డిప్యూటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు.

ముమ్మరంగా ఆన్‌లైన్‌లో ..

రెవెన్యూ రికార్డుల నమోదు

పెంట్లవెల్లి : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా అధికారులు ఆయా గ్రామాల్లో నిర్వహించిన రికర్డుల తనిఖీలు అధికారికంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు గత ఐదు రోజులుగా రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారు. ఆదివారం సెలవు దినం అయినా కూడా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు కార్యాలయానికి హాజరై తాము ఇన్నాళ్లూ కష్టపడి తనిఖీలు చేసిన రికార్డుల పూర్తి నివేదికలను అందించేందుకు పగలు, రాత్రి కష్టపడ్డారు. జిల్లాలోనే అత్యధికంగా 95శాతం భూప్రక్షాళన కార్యక్రమం ముగించి ఆన్‌లైన్ కూడా నమోదు చేయడం గర్వించ దగ్గ విషయమని తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు.

ప్రాజెక్టులపై ప్రతినెలా సమీక్ష

- జలవిజయయాత్రను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు: మర్రి జనార్దన్‌రెడ్డి
- మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్యే మర్రి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు

నాగర్‌కర్నూల్‌టౌన్: కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని భారీ నీటిపారుదల, మార్కెటింగ్ శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు వారు హైదరాబాద్‌లోని తన నివాసంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి హరీశ్‌రావును కలుసుకున్నారు. ఈసందర్భంగా ప్రాజెక్టు విషయంలో పూర్తిహామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రాజెక్టులో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయించేందుకు ప్రతి నెల కేఎల్ఐ, పాలమూరు-రంగారెడ్డి పథకాల ఇంజినీర్లతో సమీక్షా నిర్వహించనున్నట్లు హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా నియోజవర్గ ప్రజాప్రతినిధులతో కలిసి వారానికి ఒకరోజు సమీక్ష నిర్వహించి అభివృద్ధి పనులు, ప్రాజెక్టు పురోగతి పనులపై మంత్రి హరీశ్‌రావు దృష్టికి తేనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ ఇటీవల నియోజకవర్గంలో నిర్వహించిన జల విజయయాత్రను విజయవంతం చేసిన రైతులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాదయాత్ర ద్వారా గుర్తించిన సమస్యలను, రైతులకు ఇచ్చిన హామీలను, వారి విన్నవించిన వినతులపై చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ప్రజల కలలను సాకారం చేసేందుకు 30 ఏళ్లలో పూర్తి చేయలేని మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేసి మూడో లిఫ్ట్ ద్వారా ప్రధాన కాలవల నుంచి కృష్ణాజలాలను పారించామన్నారు. నియోజకవర్గంలోని చెరవులు, కుంటలను నింపి 2016 యాసంగిలో పంటలకు నీరు ఇచ్చిరికార్డుస్థాయిలో పంటలు పండేలా చర్యలు తీసుకోవడంతోపాటు 2017 ఖరీఫ్‌కు యాసంగి పంటలకు నీరు ఇచ్చి పెద్ద ఎత్తున పంటలు పండిచేలా చర్యలు తీసుకున్న అపర భగీరథుడు అందుకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కెఎల్ఐ నీరు కాల్వల్లో పారుతున్న సందర్భంగా కాల్వలలో నెలకొన్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు జల విజయ యాత్రను చేపట్టాలనే ఆలోచన వచ్చిన వెంటనే మీ దృష్టికి తీసుకు రావడం జరిగిందని, మీరు ఇచ్చిన స్ఫూర్తి, సహకారంతో చేపట్టిన జల విజయయాత్ర విజయవంతం చేయగలిగానన్నారు. నియోజకవర్గ ప్రజలు, రైతులు పూర్తి సహకారం అందించి విజయవంతం చేశారన్నారు. మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్ధిపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు మీరు చేస్తున్న కృషి, తపన నాకు ఆదర్శమన్నారు. మీరు చూపిన బాటలోనే పయనిస్తానన్నారు. కెఎల్ఐ ప్రాజెక్టు ద్వారా నిర్ధేశించిన ఆయకట్టుకు వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీటిని అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని ఆశిస్తూ మీ అండదండలు ఎల్లకాలం నాకు, నేను ప్రతినిధ్యం వహిస్తున్న నాగర్‌కర్నూల్ నియోజకవర్గంకు కలిగిస్తానని పేర్కొంటూ మంత్రి హరీశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. లక్నారం వద్ద వంతెన నిర్మాణం, గౌరెడ్డిపల్లి వద్ద యూటీ కాల్వ నిర్మాణాలు చేపట్టాలని తెల్కపల్లికి చెందిన నాయకులు మంత్రిని కోరారు. మంత్రి హరీశ్‌రావును కలిసిన వారిలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కా రఘునందన్‌రెడ్డి, బైకని శ్రీనివాస్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ నరేందర్‌రెడ్డి, పార్టీ తెల్కపల్లి మండల అధ్యక్షుడు హన్మంతురావు, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు నిర్మలా లక్ష్మారెడ్డి, సాయిపల్లవి, ఎంపీటీసీ బంగారయ్య, రైతు సమితి కోఆర్డినేటర్ పర్వత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవరెడ్డి, పార్టీ నాయకులు యాదవరెడ్డి, ప్రసాద్‌రావు, సాయిప్రసాద్ సుధాకర్, ఈశ్వర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, సాయిచంద్, నర్సింహారెడ్డి ఉన్నారు.



మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న తెల్కపల్లి నాయకులు

తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్‌టౌన్: 2018 నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుభిక్షంగా ఉండాలని, అందుకు గాను అన్ని విధాలుగా మార్గం సుగమం చేసే విధంగా భగవంతులు దీవెనలు అందించాలని పంచాయతీ రాజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. 2018 నూతన సంవత్సరం సందర్భంగా అవిభక్త పాలమూరు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2018 నూతన సంవత్సరంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి గ్రామం నుంచి ప్రతి నివాస గృహానికి నట్టింట్లోకి నల్లా సౌకర్యం కల్పించి సురక్షితమైన మంచినీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడవాలని, బంగారు తెలంగాణ సాధనకు అన్ని విధాలుగా నూతన సంవత్సరంలో మేలు చేకూరాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా సాగు, తాగు, రవాణా, విద్యా, వైద్య, రంగాల్లో అభివృద్ధి సాధనకు కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ తోడ్పాటునందించాలని కోరారు. రైతుల వ్యవసాయ రంగాభివృద్ధికి కృష్ణానది జలాలతో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా సాగునీటి సౌకర్యం మెరుగుపర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందని, అదేవిధంగా వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం సంపూర్ణంగా కృషి చేసిందని పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు బంగారు తెలంగాణ సాధనలో భాగంగా కేసీఆర్ ప్రభుత్వానికి తోడ్పాటునందించి భాగస్వామ్యులు కావాలని కోరారు.